


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 91 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 18 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు



- రాష్ట్ర రాజధాని అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
- ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి.

అమరావతి: రాష్ట్ర రాజధాని అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మిగతా..2లో

# చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం అన్న చంద్రబాబు

- విశాఖలో 'స్వస్థ్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన
- ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన



మిగతాది 2లో

అమరావతి : ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని

## భవిష్యత్‌లో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం



- భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు.
- నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు.

అమరావతి, సెప్టెంబర్ 17: బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చామని మిగతా..2లో

# జీఎస్టీ సంస్కరణలు ఆత్మనిర్భర్ భారత్‌కు పెద్ద ఊతం

140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

జీఎస్టీ సంస్కరణలపై విశాఖలో జరిగిన సమావేశంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్

ఢిల్లి : దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీ పై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి



మిగతాది 2లో

నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి.

# నిజాం పాలనలో హైదరాబాద్‌లో ఎన్నో దారుణాలు: మోదీ

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని

భారతదేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు పుట్టినరోజు సందర్భంగా తనను ఆశీర్వదించారని



హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన సమయంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో బుధవారం ఆయన మాట్లాడారు. భారతదేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు పుట్టినరోజు సందర్భంగా తనను ఆశీర్వదించారని చెప్పారు. అందుకు తానేంతో కృతజ్ఞుడినని చెప్పారు.

**అణు ముప్పులకు నవ భారతం భయపడదు!**

"1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని దేటశం చూసింది. ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. భారతదేశ గౌరవం తిరిగి నిలబెట్టింది. దీనికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం. అక్కడ గొప్ప వేడుకలు జరుగుతున్నాయి. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదు" అని మోదీ తెలిపారు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని మోదీ పిలుపునిచ్చారు.

## ఆనాటి త్యాగాల ఫలితమే.. నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది

హైదరాబాద్: తెలంగాణ గడ్డ మీద ఎంతోమంది చేసిన అసమాన త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సిద్ధించాయని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆనాటి త్యాగాల మూలంగానే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని పేర్కొన్నారు. కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెప్టెంబర్ 17 ప్రాముఖ్యత తో పాటు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు.

తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ సంచాలకుడిగా డా. ఏనుగు నరసింహారెడ్డి

నిజాం వ్యతిరేక ఉద్యమంలో జిల్లా కీలకపాత్ర :

స్వతంత్ర ఉద్యమం తో పాటు నిజాం వ్యతిరేక ఉద్యమంలో మిగతా..2లో



## తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ

'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

హైదరాబాద్: తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ మిగతా..2లో



## అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజాపాలన



- సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- తెలంగాణ సాధన కోసం సకలజనులు పోరాడారని గుర్తుచేశారు.

# దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి

- అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదన్న సీఎం
- 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం
- నూతన విద్యా విధానంపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: దేశ విద్యా విధానాన్ని మార్చేలా ఆదర్శంగా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యా విధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించామని, దీంతో పేదరిక నిర్మూలన జరగాలని ఆయన వెల్లడించారు. నూతన విద్యా విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్?లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయస్థాయికి మిగతా..2లో

## ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



- ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీ పెట్టుకోవచ్చని కేటీఆర్ అన్నారు.
- కేసీఆర్ చేసిన పనులను చెప్పలేకపోయాం కాబట్టే ఓడిపోయామని వెల్లడించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 17: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఈరోజు (బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సుందరయ్య విజ్ఞాన వేదికలో మిగతా..2లో

కదిలించే వార్త తెలుగు దినపత్రిక



### మొదటి పేజి తరువాయి

## జీఎస్టీ సంస్కరణలు ఆత్మనిర్భర్ భారత్‌కు పెద్ద ఊతం

నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను, నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ.

జీఎస్టీ సంస్కరణలు ఆత్మనిర్భర్ భారత్‌కు పెద్ద ఊతం: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు,పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. మధ్యతరగతికి ఉపశమనం : "ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరింది" అని నిర్మలా సీతారామన్ వివరించారు. పాలు, పెరుగును 5 శాతం స్లాబ్ నుంచి సున్నా శాతానికి తెచ్చాం. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి తెచ్చాం. పప్పులు, చింతపండు, ఉప్పును 12 నుంచి 5 శాతానికి తెచ్చాం. హెయిర్ ఆయిల్, షాంపూను 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. జీఎస్టీ సంస్కరణలు ఆత్మనిర్భర్ భారత్‌కు పెద్ద ఊతం. ఐదు విభాగాలు చేసి ఏ స్లాబ్‌లో ఏ వస్తువులు ఉండాలో నిర్ణయించాం. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశాం. పురుగు మందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టుకున్నాం. ఎంఎస్ఎంఈల దిగుమతులు, ఎగుమతులపై ఆలోచించాం" అని నిర్మలా సీతారామన్ వివరించారు.

## అమరావతిలో రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ డీజీపీ తో పాటు ఇతర కీలక అధికారులు హాజరయ్యారు.

అసెంబ్లీ సమావేశాలపై సమీక్ష

అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు. రేపటి ఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బిజినెస్ అడ్వైజరీ కమిటీ - సమావేశమవుతుంది. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో సమీక్ష ముగిసిన అనంతరం సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.

వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి

ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని అయ్యన్నపాత్రుడు కోరారు. తమ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశంగా ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. అయ్యన్నపాత్రుడుగా నాకు గౌరవం ఇమ్మనట్లేదు, కానీ సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉందని గుర్తుచేశారు. సభకు వస్తే ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని హెచ్చరించారు. ఉదయం బీఏసీ సమావేశంలో సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని అధికారుల్ని ఆదేశించినట్లు

## నిజాం పాలనలో హైదరాబాద్‌లో ఎన్నో దారుణాలు: మోదీ

ఇది పండుగల కాలమని, స్వదేశీ మంత్రాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. దానిని మన జీవితాల్లో చేర్చుకోవాలని చెప్పారు. "మీరు ఏది కొనుగోలు చేసినా, అది మన దేశంలోనే తయారు చేసి ఉండాలి. ఎవరైనా భారతీయుల చెమటను భరించాలి అని నా 140 కోట్ల మంది తోటి దేశస్థులకు నేను వినయంగా అభ్యర్థిస్తున్నాను. అది నా భారతదేశ నేల పరిమళాన్ని కలిగి ఉండాలి" అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికుల ధైర్యసాహసాల గురించి కూడా ప్రధాని మాట్లాడారు. "భారతమాత భద్రత దేశ అత్యున్నత ప్రాధాన్యం. పాకిస్థాన్? నుంచి వచ్చిన ఉగ్రవాదులు మన కుమార్తెలు, సోదరీమణుల గౌరవాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా స్పందిస్తూ, మేము ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేశాం. అనేక మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం" అని మోదీ తెలిపారు. మన ధైర్య సైనికులు పాక్?ను మోకాళ్లపైకి తెచ్చారని చెప్పారు.

దేశంలోని తొలి పీఎం పార్క్?కు మోదీ శంకుస్థాపన

అంతకుముందు దేశంలోని మొట్టమొదటి ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ మిత్రా) పార్క్‌కు మోదీ శంకుస్థాపన చేశారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ ప్రచారాలను కూడా ప్రారంభించారు. మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్?ప్రదేశ్?, మహారాష్ట్రలోని ఏడు ప్రదేశాలలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సౌకర్యాలతో పెద్ద ఎత్తున వస్త్ర తయారీ కేంద్రాలను స్థాపించడానికి కేంద్రం మిత్రా పథకాన్ని ప్రారంభించింది. ధార్ జిల్లాలోని భైన్సోలా గ్రామంలో దాదాపు 2,158 ఎకరాల్లో పీఎం మిత్రా పార్క్ నిర్మాణం జరుగుతోంది. ఇది ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కూడి ఉంటుంది. పత్తి ఉత్పత్తిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. 20 మెగా లీటర్ల పర్ డే కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, 10 మెగావోల్ట్-ఆంపియర్ల సోలార్ పవర్ ప్లాంట్, నిరంతర నీరు, విద్యుత్ సరఫరా, ఆధునిక రోడ్లు, 81 ప్లగ్-అండ్-ప్లే యూనిట్లు వంటి సౌకర్యాలను ఈ పార్కులో అభివృద్ధి చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.

## దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి

మన విద్యా విధానం సరితూగట్లేదని, విద్యలో ప్రభుత్వ పాత్ర చాలా మేర తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఒక్కటే మార్గం : ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారని, వారిలో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖకు బడ్జెట్?లో రూ.21 వేల కోట్లు కేటాయిస్తే ఏకంగా 98 శాతం నిధులు ఫ్యాకల్టీ జీతాలకే పోతున్నాయని అన్నారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమన్న సీఎం విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఉస్మానియా కాకతీయ, యూనివర్సిటీలు : గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కీలక పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్న రేవంత్? రెడ్డి అందుకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమూల మార్పులు రావాలి : తెలంగాణలో 11 వేల ప్రైవేట్ పాఠశాలలుంటే అందులో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, కానీ 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 18 లక్షల మంది మాత్రమే చదువుతున్నారని సీఎం అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలని, విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోవడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యపై రుణాలకు ఎఫ్?ఆర్?బీఎం పరిధి : పాఠశాల విద్యలో లోపాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపై తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. ఎఫ్?ఆర్?బీఎం అనేది భారతదేశంలో ఆర్థిక క్రమశిక్షణను, బాధ్యతాయుతమైన బడ్జెట్ నిర్వహణను ప్రోత్సహించడానికి రూపొందించారు. దీని ప్రకారం రాష్ట్ర ఆదాయం, అప్పులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఎఫ్?ఆర్?బీఎం పరిధిని విధిస్తుంది. ఈ సమీక్షా సమావేశంలో విద్యా కమిషన్? ఛైర్మన్? ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఆచార్య కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, టీచర్? ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, విద్యావేత్తలు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్?లు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన

కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజాపాలన

సిద్దిపేట, సెప్టెంబర్ 17: జిల్లాలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట, తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ అంటూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్నట్లు తెలిపారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు మంత్రి. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతోందని చెప్పుకొచ్చారు. తెలంగాణ సాధన కోసం సకలజనులు పోరాడారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని..

# చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

### మొదటి పేజి తరువాయి

ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

### మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### ప్రజారోగ్యానికి భరోసా

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు



యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

### మహిళాభ్యున్నతే లక్ష్యం

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

### ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

### విశాఖపై వరాల జల్లు

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

### మొదటి పేజి తరువాయి

విద్యార్థులు రౌండ్ టేబుల్ పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. సర్కార్ నడపడం లేదు సర్కస్ నడుపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మంత్రులు ఒక మాట.. ముఖ్యమంత్రి మరొక మాట అంటూ ఎద్దేవా చేశారు. సృజన్ రెడ్డికి సింగరేణిలో 300 కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇచ్చారని ఆరోపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ కి డబ్బులు ఉండవని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీ పెట్టుకోవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పనులను చెప్పలేకపోయాం కాబట్టే ఓడిపోయామని వెల్లడించారు.

### నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు..

రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్‌పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. ముంబై పోలీస్‌లు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడారని.. ఇప్పుడు అధికారంలో వచ్చినాక తెలిసిందన్నారు. పది నియోజకవర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు పోవాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు.

ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు

ఆర్ఆర్ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్‌మెంట్ మార్చారని.. సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారన్నారు. అలైన్ మెంట్ మార్చితే ఆర్ఆర్ఆర్‌కు డబ్బులు ఇవ్వమని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ తామే కడతాం అని రేవంత్ కేంద్రానికి చెప్పారని.. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లో కూడా అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి బంధువుల భూములు రేట్లు పెంచేందుకు ఆర్ఆర్ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి, వారి బంధువుల డ్రామాలు ఆడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

### కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..

పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేనీ దుస్థితిలో ఉన్నారన్నారు. ఆర్ఆర్ఆర్‌లో రేవంత్ రెడ్డి పెద్ద అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. 'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే. ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుంది' అని మాజీ మంత్రి అన్నారు. తీన్మార్ మల్లన్న పార్టీపై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చున్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ కు వస్తున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్



నుంచి పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వక కాలేజీలు బంద్, ఆరోగ్యశ్రీ రాక హాస్పిటల్ సేవలు బంద్, యూరియా లేక వ్యవసాయం బంద్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

### బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..

'మా హయాంలో గ్రూప్1పేపర్ లీక్ అయిందని తెలిస్తే పరీక్ష రద్దు చేశాం. నీ హయాంలో అవకతవకలు జరిగితే ఎందుకు రద్దు చేయవు ఎవరిది నియంత పాలన. రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబ పాలన లేదంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్ రెడ్డి నవ్వుతారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి మరో రెండు కాంట్రాక్టులు ఇచ్చారు. రేవంత్ రెడ్డి పని దోచుకోవడం డిల్లీకి ముటలు పంపడం' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 3 సర్వేలు చేయించిందన్నారు. మూడ సర్వేల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ చేయి గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవుపలికారు.

# ఆనాటి త్యాగాల ఫలితమే.. నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది

### మొదటి పేజి తరువాయి



రంగారెడ్డి జిల్లా కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలోనే అన్ని ఉద్యమాలు ఊపిరి పోసుకోగా..నగరాన్ని ఆనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లాలో కొండా వెంకట రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కాటం లక్ష్మీనారాయణ, గంగారం వంటి అనేకమంది ప్రముఖులు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మలిదశ ఉద్యమంలోనూ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ ఉద్యమంలో అమరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. 2014 జూన్ 2న అవతరించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన ఘనత అమరులదేనని పేర్కొన్నారు.

### అందుకోసమే అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ.. చిట్ చాట్ లో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందంజ :

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందున్నదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం ధృఢమైన దీక్షతో ముందుకు వెళ్తున్నదన్నారు. మహాలక్ష్మి పథకం కింద అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని జిల్లాలో ఇప్పటివరకు 33కోట్ల 66లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 70వేల 336 మంది ఉచిత వైద్య సేవలు పొందారని చెప్పారు. గ్యాస్ సబ్సిడీ పథకం వల్ల జిల్లాలో 2 లక్షల 11వేల 672 కుటుంబాలకు లబ్ది కలిగిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల 25వేల కుటుంబాలకు జీరో బిల్లును జారీ చేయడం జరిగిందన్నారు. ఈ బిల్లులకుగాను ప్రభుత్వం 154కోట్ల 77లక్షలను సబ్సిడీ కింద చెల్లించిందన్నారు. రుణమాఫీ పథకంలో జిల్లాలో 1 లక్ష 268 మంది రైతులకు రూ.769కోట్ల 53లక్షల రూపాయలను మాఫీ చేయడం జరిగిందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు.

### ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..

### ఫ్యూచర్ సిటీ..గేమ్ చేంజర్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇండియాలోని నగరాల్లో మేటి నగరంగా, గేమ్ చేంజర్‌గా ఈ కొత్త నగరం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ'ని ఏర్పాటు చేసి ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మాసిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డులను అనుసంధానించేందుకు పలు చోట్ల రేడియల్ రోడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. హైద్రాబాద్ నగరంతోపాటు ఫ్యూచర్ సిటీ మధ్య ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపర్చేందుకు రూ.4వేల కోట్ల అంచనా వ్యయంతో 300 అడుగుల వెడల్పుతో రేడియల్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు.

### మరో వివాదంలో సిరిసిల్ల కలెక్టర్.. స్టేజీ మీదే విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం

మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించిందన్నారు. ఎకనామిక్ సర్వే 2024-25 ప్రకారం రంగారెడ్డి జిల్లా 11.46 లక్షల తలసరి ఆదాయంతో రాష్ట్రంతోపాటు దేశంలోనే జిడిపిలో ఫార్మా, ఐటీ, టూరిజం ఇతర సేవల రంగాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధు సూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టర్ ఏవో సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# భవిష్యత్‌లో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

### వాటిపై చర్చకు సిద్ధం

'నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలి. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటుపరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్లపాటు వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల



ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటుపై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుపతిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు' అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

# సంపాదకీయం

## తొలి ప్రభాతంలో ఆధునిక నేపాల్

మధ్య తరగతి, ఆంగ్ల భాషా ప్రావీణ్య, వృత్తి నిపుణుల కుటుంబాల నేపథ్యమున్న భారతీయులు తమ మాతృభూమేతర దేశాల గురించి తెలుసుకోదలిచినప్పుడు సర్వసాధారణంగా వారి ఆసక్తి పాశ్చాత్య దేశాల పైనే ఉంటుంది. సహజంగానే అమెరికా, ఇంగ్లాండ్‌లను వారు ఎక్కువగా ఇష్టపడతారు. అలాగే ఫ్రాన్స్, ఇటలీ కూడా భారతీయుల శ్రద్ధకు నోచుకుంటాయి. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే నేను ఆ పాశ్చాత్య దేశాల గురించి చాలా తెలుసుకున్నాను. అదృష్టవశాత్తు నేను పెరిగిన పరిసరాలు నాకు సమీపంలో ఉన్న ఇతర దేశాలపై శ్రద్ధాసక్తులను జనింపచేశాయి. నేను తొలుత ప్రస్తావించిన నేపథ్యం నుంచి వచ్చిన భారతీయులు సాధారణంగా ఈ సమీప దేశాల పట్ల ఉదాసీనవైఖరి చూపడం కద్దు. ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు నా స్వస్థలం డెహ్రాడూన్ కూడా 18వ శతాబ్ది తుదినాళ్లలో నేపాల్ గూరా? రాజ్యం అధీనంలోకి వెళ్లాయి. గూరా?ల నుంచి ఉత్తరాఖండ్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ వారి అనేక సైనిక పటాలాలకు డెహ్రాడూన్ ప్రధాన స్థావరంగా ఉండేది. ఆ సైనికులలో అత్యధికులు నేపాలీలు. ఈ కారణంగా డెహ్రాడూడ్‌లో ఉన్న సైనిక పటాలాల పేర్లలో 'గూరా?' అనే పదం తప్పనిసరిగా ఉండేది. నా బాల్యంపై నేపాలీ ప్రభావం విస్తృతమైనది, విస్మరించలేనిది. నేను చదివిన పాఠశాల, 1950ల్లో తమ స్వదేశం నేపాల్ నుంచి పరారై వచ్చిన కులీన రాణాలు స్థాపించింది. మా ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లే మార్గం పొడుగునా నేపాలీ భాషీయుల ఆవాసాలు ఉండేవి. క్రీడలలో నా తొలి ఆరాధ్యుడు నేపాలీ సంతతికి చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ ఆటగాడు రామ్‌బహదూర్ చెత్రి. ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ ముగిసిన అనంతరం కలకత్తా నుంచి డెహ్రాడూన్‌కు వచ్చి మా బాబాయితో కలిసి ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్‌ను ఆయనే నిర్వహిస్తుండేవారు. ఈ అనుబంధాల కారణంగా యవ్వనంలోను ఆ తరువాత నేను చాలాసార్లు నేపాల్‌ను సందర్శించాను. నా నేపాలీ స్నేహితులలో ఒకరు ఖాట్మండులో ఒక పత్రికా సంపాదకుడుగా ఉన్నాడు. ఈ అనుబంధాల కారణంగానే, నేపాల్ చరిత్రపై ఇటీవల ప్రచురితమైన '%చీవజుఖుశ్రీ అల్ ష్ట్రవ ూశీఅష్ట్ర 1950%' చాలా ఆసక్తితో చదివాను. ప్రత్యోష్ అన్టా, లోక్‌రంజన్ పరజులి, మార్క్ లైష్టీ ఈ విశిష్ట గ్రంథ సంపాదకులు. రాణాల పాలన నుంచి నేపాల్ విముక్తమైన అనంతర కాలంలో ఆ హిమాలయ రాజ్యంలో సంభవించిన మార్పులను ఈ పుస్తకంలోని వ్యాసాలు వివరించాయి. 19వ శతాబ్దంలో నేపాల్ రాజకీయాలను శాసించిన రాణాలు స్వతంత్ర ఆలోచనా ధోరణులను, సృజనాత్మక స్వేచ్ఛను పూర్తిగా నియంత్రించారు. రాణాల పాలనా శృంఖలాల నుంచి బయటపడిన తరువాత నేపాల్‌లో చోటుచేసుకున్న సాంస్కృతిక వికాసాన్ని, సామాజిక మార్పులను ఈ పుస్తకం విపులీకరించింది. ఖాట్మండులోని చరిత్రాత్మక టీ దుకాణం 'తిలౌరి మైలాకో పసల్' గురించి ప్రవాస్ గౌతమ్ రాసిన కథనం ఈ పుస్తకంలోని మొదటి వ్యాసం. తేనేటి సేవనం సంప్రదాయ నేపాలీ సంస్కృతిలో భాగం కాదు. ప్రపంచ యుద్ధాలలో సుదూర దేశాలకు వెళ్లిన గూరా? సైనికులు తమకు అలవాటయిన తేనీటి సేవనాన్ని మాతృభూమికి పరిచయం చేశారు. ప్రస్తావిత టీ షాప్‌కు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలతో పాటు ఫుట్‌బాల్ క్రీడాకారులు, వారి అభిమానులు నిత్యం వస్తుండేవారు. రాజకీయ పరిణామాల గురించి చర్చించేందుకు, తమ ఉద్యమ కార్యకలాపాలను నిర్ణయించుకునేందుకు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలు 'తిలౌరి మైలాకో పసల్'కు వచ్చేవారు. ఇక ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మ్యాచ్‌కు ముందు, మ్యాచ్ అయిపోయిన తరువాత విధిగా అక్కడకు వస్తుండేవారు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లతో పాటు సినిమాల గురించి వారు మాట్లాడుకునేవారని గౌతమ్ రాశారు (ఖాట్మండులో సినిమా థియేటర్లు 1950ల తొలినాళ్లలో ప్రారంభమయ్యాయి). ఖాట్మండు లోయలోని ఇతర ప్రదేశాలలో టీషాప్‌ల వలే కాకుండా 'తిలౌరి మైలాకో పసల్' కస్టమర్లలో అన్ని కులాలవారు ఉండేవారు. దుకాణ యజమానులు అయిన సోదరులు ఉదార భావాలు ఉన్న ప్రగతిశీలురు. అది వారికి వ్యాపార లబ్ధిని సమకూర్చింది. అయినప్పటికీ సంప్రదాయ సామాజిక వివక్షలు కొనసాగుతూనే ఉండేవి. అగ్ర కులాల విద్యావంతులు ఆ విశాల టీ షాప్ లోపల రుచికరమైన తేనేటిని సేవిస్తుండగా కింది కులాల శ్రామికులు సాధారణంగా దుకాణం వెలుపలే టీ తాగి వెళ్లిపోతుండేవారు. 1950ల్లో ఆర్థికాభివృద్ధే ప్రధాన లక్ష్యమయిన తరుణంలో నేపాలీల ఆలోచనలను 'బికాస్' లేదా అభివృద్ధి భావన అమితంగా ప్రభావితం చేసిందని బన్దన గ్యావలీ తన వ్యాసంలో పేర్కొన్నారు. పొరుగున ఉన్న భారత్, వలసపాలన నుంచి విముక్తి పొందుతున్న అనేక ఆసియా, ఆఫ్రికన్ దేశాల వలే నేపాల్ కూడా మరిన్ని రహదారులు, మరిన్ని ఫ్యాక్టరీలు, విద్యుదుత్పాదన కేంద్రాలకు, మహానగరాల నిర్మాణానికి ఆరాటపడింది. వాటిని సమకూర్చుకోవడమే 'అభివృద్ధి' అని విశ్వసించింది. పెట్టుబడిదారీ అనుకూల, సామ్యవాద అనుకూల వర్గాలు రెండిటికీ ఇటువంటి దార్శనికతే కలిగి ఉండేవి. కాకపోతే పెట్టుబడిదారీ విధాన అనుకూలురు మార్కెట్ ఆధారంగానే అటువంటి అభివృద్ధి సిద్ధిస్తుందని విశ్వసించేవారు. సామ్యవాద సానుకూలురు కార్మికవర్గ రాజకీయ పక్షం నాయకత్వంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమని వాదిస్తుండేవారు (బన్దన ప్రస్తావించని ఒక విశేషం ఉన్నది. 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను అటు నేపాల్‌లోను, ఇటు భారత్‌లోను చాలా మంది తల్లిదండ్రులు తమ మగబిడ్డలకు బికాస్ లేదా దాని సంస్కృత రూపమైన వికాస్ అని నామకరణం చేసేవారు). రాణాల పాలన ముగిసిన అనంతరం నేపాలీల మేధో వికాసం,

## చైనా కండబల ప్రదర్శన



రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? రేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%-%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం%-%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామా లన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

## పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా?



అద్దెగర్భం లేదా సరొగసి అనేది వైద్యరంగంలో ఒక విప్లవం. అనారోగ్య సమస్యలు, ఇతర కారణాల వల్ల సంతానం కలగని దంపతులకు ఇదొక వరం. కానీ, కొందరి ధనాశ మూలంగా సరొగసి విధానం ఒక వ్యాపారంగా మారిపోవడం బాధాకరం. కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం ఈ పరిస్థితికి అద్దం పడుతున్నది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో పనిచేసే మహిళలు అద్దెగర్భాలతో పిల్లల్ని కనడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. వారి అవసరాన్ని, పిల్లలు లేని దంపతుల నిస్సహాయతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న కొన్ని కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు డబ్బులను ఎరగా చూపి నిరుపేద మహిళలను బిడ్డలను కనే యంత్రాలుగా మారుస్తున్నాయి. మన దేశంలోని మహిళల అమాయకత్వం, పేదరికం, చట్టాల్లోని లొసుగుల మూలంగా దేశ, విదేశీ జంటలు మన దేశాన్ని సరొగసి కోసం ఎంచుకుంటున్నాయి. దీన్ని నియంత్రించడానికి 2015లో సరొగసి రెగ్యులేషన్ బిల్లును తీసుకురాగా, అనేక సవరణలు, మార్పుల తర్వాత 2021లో ఇది ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం వివాహితులైన దంపతులు మాత్రమే సరొగసి ద్వారా సంతానాన్ని పొందడానికి అర్హులు. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ ఆ దంపతులకు బంధువై ఉండాలి. శుక్రకణం, అండం ఎవరిదో వారే చట్టబద్ధమై తల్లిదండ్రులు అవుతారు. వైద్య ఖర్చులు, పోషణ సౌకర్యాలు తప్ప మరే విధమైన ఆర్థిక లావాదేవీలు ఈ ఒప్పందంలో ఉండకూడదు. సరొగసి ద్వారా బిడ్డను కన్న మహిళకు ఆ సంతానం మీద ఎలాంటి హక్కులు ఉండవు.ఒకవేళ సరొగసి తల్లి అండ ప్రదాత అయి ఉంటే, కోర్టు ద్వారా ఆమె విజిటింగ్ హక్కును పొందవచ్చు. జన్మించిన బిడ్డకు అంగవైకల్యం లేక మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్టయితే వారి బాధ్యత తల్లిదండ్రులదే అవుతుంది తప్ప, గర్భాన్ని ఇచ్చిన తల్లిది కాదు. గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహిళ వయసు 23-35 ఏండ్ల మధ్య ఉండాలి. వివాహిత అయి ఉండాలి. అంతకుముందు కనీసం ఒక బిడ్డకు తల్లి అయి ఉండాలి. ఆమె తన జీవిత కాలంలో ఒకసారి మాత్రమే గర్భాన్ని అద్దెకు ఇవ్వాలి. సరొగసి నియంత్రణ చట్టం-2021 ప్రకారం అద్దె గర్భాన్ని ఆశించే దంపతులు పురుషులకు 25-55 ఏండ్లు, స్త్రీలకు 25-50 ఏండ్లలోపు ఉండాలి. అవివాహితులు, ట్రాన్స్‌జెండర్స్ అనర్హులు. 2025 చట్ట సవరణ ద్వారా వితంతువులు అర్హులవుతారు. వారికి అంతకుముందు సహజమైన, దత్తత లేక సరొగసి బిడ్డలు ఉండకూడదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు రూ.10 లక్షల జరిమానా, పదేండ్ల శిక్ష పడుతుంది. భారతదేశంలో అత్యధిక జనాభా ఉండటమే కాదు, నిరక్షరాస్యత, పేదరికం, వెనుకబాటుతనం, మత విశ్వాసాలు, కుల కట్టుబాట్లు కూడా ఇక్కడ ఎక్కువే. పై కారణాల వల్ల చిన్న వయసులోనే మన దేశంలో వివాహాలు జరుగుతాయి. వివాహ వయస్సు స్త్రీలకు 18 ఏండ్లు, పురుషులకు 21 ఏండ్లు అని చట్టం చెప్తున్నప్పటికీ, 40 శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని గణాంకాల ద్వారా తెలుస్తున్నది. అందుకే చిన్న వయసులోనే పిల్లల్ని కనడం సర్వసాధారణం. సంతానోత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నప్పటికీ మన దేశంలో సంతానలేమి సమస్యలతో ఉన్న వారి సంఖ్య 10-15 శాతం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా 15-20 శాతంగా ఉంది. 2.75 కోట్ల మంది సంతానలేమితో బాధపడుతున్నట్టు ఓ అంచనా. తెలంగాణలో ఈ సంఖ్య 25.7 శాతంగా ఉన్నది. మానవ సహజ స్వభావాన్ని, బలహీనతలను, కోరికలను లాభాలుగా మార్చుకునే పెట్టుబడిదారీ సంస్కృతిలో సరొగసి ఒక వ్యాపారంగా మారింది. మన దేశంలో ఢిల్లీ తర్వాత అత్యధిక ఫెర్టిలిటీ కేంద్రాలున్న నగరం హైదరాబాదే. ఐవీఎఫ్, ఐయూఐ తదితర ప్రయత్నాల తర్వాత దంపతులను సరొగసి వైపు మళ్లించి రూ.20-30 లక్షల వరకు వసూళ్లు చేస్తూ ఈ వ్యాపారాన్ని లాభసాటిగా నడిపిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాలెన్నో ఉన్నాయి. అయితే, బాధితుల ఫిర్యాదుల మేరకు విచారణ జరపడం, నిందితులను అరెస్టు చేయడం తప్ప, పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. ఆయా కేంద్రాల చట్టబద్ధత గురించి, ఫెర్టిలిటీ పేరుతో జరుగుతున్న చైల్డ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై నియంత్రణ లేకపోవడంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. ఈ మధ్య వెలుగులోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ వ్యవహారంతో దీనిపై మళ్లీ అందరి దృష్టి మళ్లింది. గతంలో కూడా కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోనూ ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. ఈ అద్దెగర్భాల వ్యాపారాన్ని అరికట్టకపోతే అనేక సామాజిక, నైతిక, కుటుంబ సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటికైనా అప్రమత్తమై ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.

## ఒక్క యూరియా బస్తా కోసం!



రాగాలు తీసిన రైతన్న నేడు గాయాలపాలాయెనే/ రాజోలే బతికిన రైతన్న నేడు దారి లేనోడాయెనే/ నాడు పచ్చాని పంటల్లో నెలవంక తీరు నిలిసిన రైతన్న/ వాడిపోయి నేడు రాలిపోతున్నాడు ఎవ్వరి పాపమన్నా/ దేశానికి తిండి పెట్టేటి రైతు చేతులెత్తి వేడుకుంటుండు నేడు/ ఒక్క యూరియా బత్త కోసం పడిగాపులు గాస్తున్నడు/ తన పంటను బతికించగా అయ్యో తండ్లాట బడుతున్నడు%ొ%' %-% రచయిత, గాయకుడు మానుకోట ప్రసాద్ రచించి, పాడిన ఈ గాథ తెలంగాణ రైతుల వ్యథను కళ్లకు కడుతున్నది. యూట్యూబ్‌లో విడుదలైన రెండు రోజులకే సుమారు లక్ష మంది వీక్షించిన ఈ పాట ఇప్పుడు రైతులందరి నోట నానుతుండటం రాష్ట్రంలో అన్నదాతలు పడుతున్న గోసకు అద్దం పడుతున్నది. రైతన్నకు పంటంటే ప్రాణం. ఆరుగాలం శ్రమించి సాకిన పంటను అన్నదాత కన్నబిడ్డోలే చూసుకుంటడు. కన్నబిడ్డలను పస్తులుంచైనా సరే, తన కుటుంబం కడుపు నింపే భూతల్లి కడుపు నింపుతడు తొలుత. అందుకే ఎరువులు లేక ఎర్రబారి కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పంటకు ఊపిరిపోసేందుకు తన ఊపిరిని సైతం పణంగా పెడుతున్నడు. లైన్లలో నిలబడ్డోళ్లు రైతులే కాదని దబాయిస్తున్న కాంగ్రెస్ పాలకుల నిందలను మోస్తున్నడు. పోలీసుల దెబ్బలను కాస్తున్నడు. రక్తపు బొట్టు చిందించైనా పంటకు బువ్వ పెట్టాలని తెగిస్తున్నడు. నెల రోజులుగా రాత్రనక, పగలనక, ఎండనక, వాననక లైన్లలో నిలబడ్డ రైతులో నేడు సహనం చచ్చి, సాహసం పుట్టింది. ఓపిక నశించి, తెగువ పురుడుపోసుకుంది. అందుకే ఇప్పుడు తెగబడుతున్నడు. నమ్మించి నట్టేట ముంచిన సర్కారును నిలదీస్తున్నడు. క్యూ లైన్లలో నిలబడలేక, రోడ్లపైకి వచ్చి లొల్లి చేస్తున్నరని బరితెగించి మాట్లాడుతున్న ఏలికలపై పోరాటానికి బరిగీస్తున్నడు. రక్తం చిందినా, నెత్తురు పారినా వెరవడం లేదు. పంట కోసం రక్తం చిందించడానికైనా, నెత్తురు కళ్లజూడటానికైనా సిద్ధమంటున్నడు. ఒకప్పుడు భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన రైతన్న, నేడు ఆ భూమిలో పండే పంట కోసం పోరు సల్పుతున్నడు. నాడు ప్రత్యేక తెలంగాణ అస్తిత్వం కోసం వలస పాలకులపై రాళ్లెత్తిన మానుకోట, నేడు తన అస్తిత్వానికే ముప్పు తెస్తున్న స్వరాష్ట్ర పాలకుల వైఖరిని నిరసిస్తూ మరోసారి రాళ్లెత్తింది. ఎరువుల దుకాణం ముందు నిప్పుపెట్టి అన్నదాతల గుండెల్లో మండుతున్న ఆగ్రహ జ్వాలల సెగను పాలకులకు తగిలేలా చేసింది. దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు పంటను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పాలనలో దొంగలా మారి ఎరువులు దోచుకునే పరిస్థితి వచ్చింది. ఓట్లేసిన పాపానికి పాలకులను ఏమీ అనలేక అన్నదాత తన చెప్పులతో తానే కొట్టుకునే దుస్థితి వచ్చింది. దీనంతటికి కారకులెవరు? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు? మన పక్కనున్న ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ పాపం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులది కాదా? దేశంలో 28 రాష్ట్రాలున్నాయి. కానీ, తెలంగాణ కర్షకులే యూరియా కోసం ఎందుకు కష్టాలు పడుతున్నరు?ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆఖరికి అత్యధిక వరి పండించే పంజాబ్ రాష్ట్రంలోనూ అన్నదాతలు పంటపొలాల్లోనే కనిపిస్తున్నరు. కానీ, మన తెలంగాణలో మాత్రం పొద్దటి నుంచి రాత్రి దాకా ఎరువుల కోసం ఎందుకు పడిగాపులు కాస్తున్నరు? అక్కడే రాత్రంతా ఎందుకు కావలి కాస్తున్నరు? ఈ ఏడాది ఎగువన కురిసిన వర్షాలకు కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోని రిజర్వాయర్లన్నీ ముందుగానే నిండాయి. జూలై నెలలోనే కృష్ణమ్మ సంద్రానికి ఉరకలెత్తింది. దీంతో గతానికి భిన్నంగా రాష్ట్రంలో ముందే సాగు జోరందుకున్నది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 1.20 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగైనట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. నిరుడు ఇదే సమయానికి తెలంగాణలో 91.21 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగైంది. అంటే ఈ ఏడాది సుమారు 28 లక్షల ఎకరాలకు పైగా ఎక్కువ భూమి సాగులోకి వచ్చింది. ఇందులో అత్యధికం వరి పంటేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ లెక్కన సుమారు 10.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ నిపుణుల అంచనా. కానీ, మొద్దునిద్ర పోయిన కాంగ్రెస్ సర్కార్ ఎవుసాన్ని గాలికొదిలేసింది. ముందస్తు ప్రతిపాదనలు పంపించి, కేంద్రం నుంచి యూరియా సకాలంలో తెప్పించడంలో హస్తం ప్రభుత్వం విఫలమైంది. దానికితోడు పుట్టుకతోనే తెలంగాణపై కక్ష పెంచుకున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్, మరింత వివక్ష చూపించింది. దీంతో రైతులు నేడు రోడ్డన పడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు విరుద్ధంగా కేంద్రం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. ఇందులో ఆగస్టు నాటికి 8.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి పంపించాల్సి ఉంది. కానీ, తెలంగాణ రైతులపై సవతి తల్లి ప్రేమ అయినా చూపించడానికి మనస్కరించని కేంద్ర ప్రభుత్వం 5.12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే పంపించింది. అంటే, ఆగస్టు నాటికి సుమారు 3.18 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్టు లెక్క. చోటేభాయ్-బడేభాయ్ కలిసి పన్నిన ఈ కుట్రలో తెలంగాణ రైతాంగం బలైంది. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఒకరిపై మరొకరు నెపం నెడుతూ తప్పించుకోవాలని చూస్తున్నారు. యూరియా కొరత లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పగా, ఆపరేషన్ సిందూర్ కారణంగా చైనా నుంచి సకాలంలో యూరియా అందలేదని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు పొంతన లేకుండా మాట్లాడారు. ముగిసిందో, లేదో తెలియని ఆపరేషన్ సిందూర్‌కు యూరియాకు అసలు ఏం సంబంధం? ఒకవేళ అదే నిజమైతే ఆ వైఫల్యానికి ఎవరు కారణం? మరోవైపు యూరియా కొరత లేదని బుకాయిస్తూనే, రైతులకు లైన్లలో నిలబడే ఓపిక లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరియా అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడం హాస్యాస్పదం. రెండేండ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ పోరుకు, యూరియాకు ముడిపెట్టడమంటే మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టినట్టే. వాస్తవానికి, రాష్ట్రవ్యాప్తంగా లైన్లలో కనిపిస్తున్న వారందరూ చిన్న, సన్నకారు రైతులే. వారంతా పొట్లాడేది ఒక్క బస్తా యూరియా కోసమే. పెద్ద ఆసాములు, భూస్వాములు ఎక్కడా లైన్లలో నిలబడ్డ దాఖలాలు లేదు. మరి వారికి యూరియా ఎక్కడి నుంచి వస్తున్నది? ఇక్కడే అసలు మతలబు ఉంది. రాష్ట్రానికి వస్తున్న యూరియాలో సింహభాగం ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారు. వాటిని బ్లాక్ మార్కెట్‌లో బడా రైతులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నరు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర పాలకులకు తెలియనిది కాదు. కానీ, వారిపై చర్యలు తీసుకుంటే కమీషన్లు ముట్టవు కదా! అందుకే, చిన్న, సన్నకారు రైతుల ప్టొటకొట్టి వాళ్లు కడుపు నింపుకొంటున్నరు. పొట్ట పగిలేలా యూరియా బుక్కుతున్నరు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

గురువారం- 18 - సెప్టెంబర్- 2025

## భారత ప్రధాన మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోడీ గారికి 75వ డైమండ్ జూబ్లీ జన్మదిన శుభాకాంక్షలు.

### ఘనంగా జన్మదిన వేడుకలు ను నిర్వహించిన న్యూ శరవణ స్వీట్స్ బేకరి అధినేత బిజెపి నాయకులు ఆర్ మురళి.

### బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు



వరదయ్యపాలెం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:**'తిరుపతి జిల్లా వరదయ్య పాలెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా వెన్నతో తయారుచేసిన స్పెషల్ కేక్ కట్ చేసి పేదలకు పంచ పెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా న్యూ శరవణ స్వీట్స్ బేకరి అధినేత వరదయ్యపాలెం బిజెపి నాయకులు ఆర్ మురళి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడు, నవ భారత నిర్మాత, విజయవంతమైన ప్రధాన సేవకుడు, గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోడీ కి తన పుట్టినరోజు సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.తెలియజేస్తున్నాను "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మరియు సబ్ కా ప్రయాస్" అనే నినాదంతో, ప్రధాన మంత్రి మోడీ జీ అన్ని వర్గాల అభ్యున్నతికి మరియు 'స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం' నిర్మాణ లక్ష్యాన్ని సాధించడానికి అనేక విప్లవాత్మక చర్యలు తీసుకున్నారు. మీ దార్శనిక నాయకత్వంలో,మన దేశం యొక్క ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మీ సమర్థవంతమైన మార్గదర్శకత్వం మనందరికీ, లక్షలాది మంది బిజెపి కార్యకర్తలకు ప్రేరణ.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షులు పురుషోత్తం ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు సిద్దలయ్య, జనసేన నాయకుడు తడ శ్రీనివాసులు, టిడిపి నాయకులు మునుభూషణఅమ్మ, భారతమ్మ, సురేష్ రెడ్డి, మిర్చి మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా

## సాగు ఖర్చును తగ్గించవచ్చు

### వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి




కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కమలాపురం మండలము చదివిరాళ్ల మరియు రామచంద్రాపురం గ్రామ రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి రైతులకు తెలియజేశారు. రబీ సాగుకు అనుకూలమైన పంటలను గూర్చి రైతులకు తెలియజేశారు. మినుము శనగ పంటలు వేసే రైతులను ఉద్దేశించి సాగు పద్ధతి, ఎరువుల యాజమాన్యం, విత్తన శుద్ధి సస్యరక్షణ చర్యలను గూర్చి వివరించారు. డి ఏ పి ఎరువులు కమలాపురం మండలంలోని చదివిరావల్ల నల్లింగాయపల్లి రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన మంచి దిగుబడిని పొందవచ్చని తెలిపారు. ఖరీఫ్ 2025 కు సంబంధించి ఈ పంట నమోదు సెప్టెంబరు 30వ తేదీ లోపల పూర్తి అవుతుందని కావున ఇంకా ఎవరైనా రైతులు ఈ పంట నమోదు చేసుకోనట్లయితే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సునీల్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వరూప లతా కుమారి మరియు రైతులు పాల్గొన్నారు.

### బకారాపురం నందు8వ

## రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** 8వ రాష్ట్రీయ పోషణ మాసం 17 సెప్టెంబర్ -16అక్టోబర్ 20258వరాష్ట్రీయపోషణమాసోత్సవ కార్యక్రమం పులివెందుల మండలం లోని బాకరాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు పులివెందుల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వి. సునీత, మున్సిపల్ కమిషనర్ రాముడుఆధ్వర్యంలోబుధ వారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పులివెందుల ఉప్పరపాలక చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు వారి చేతుల మీదుగా 6నెలలు నిండిన పిల్లలకు చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వి సునీత మేడం మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది గా పేర్కొంటూ, స్థూలకాయం నివారణకు చక్కెర మరియు నూనె వినియోగం తగ్గించాలని, శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు, ఐ వై సి ఎఫ్ పద్ధతులు, పోషణ మరియు సంరక్షణ లో పురుషుల భాగస్వామ్యం ను ప్రోత్సహించాలని, స్థానికానికి మద్దతు -గ్రామీణ శక్తి కి మార్గం, పోషణ కు బలమైన పునాది అని వివరణ తెలుపడమే కాకుండా సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ కు బలమైన అడుగు అని సీడీపీఓ వి.సునీత మేడం తమరి అమూల్యమైన సలహాలు ప్రజలకు తెలియజేయడమే కాకుండా ఈ కార్యక్రమం నందు 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన వేడుక విజయవంతం గా జరపడమైనది. ఈ కార్యక్రమం నందు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ బి. రాజ్యలక్ష్మి, బి. హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన

### స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము



పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా బుధవారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహనా మరియు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అలాగే టీబీ మరియు హెపాటేటిస్ గురించి అలాగే క్యాన్సర్ పరీక్ష లు అలాగే క్యాన్సర్ పై అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ లత రెడ్డి ఈ కార్యక్రమం లో హాజరు అయ్యారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ పోస్టర్లను డాక్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్:బాలాజీ సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి ఆశ వర్కర్ లు ఏఎన్ఎం అనురాధ లు అంగన్వాడీ కార్యకర్తలు టీవీ భాగ్య లక్ష్మి వైద్య సిబ్బంది, సిడిఎస్ సిబ్బంధి పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులు

## ఆరోగ్య విషయంలో నిర్లకం వహించరాదు



పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు ఆరోగ్య విషయాల పట్ల నిర్లక్ష్యం వహించరాదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రాముడులు పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవ- 2025 లో భాగంగా బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బాకరాపురం నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్య విషయంలో నిర్లకం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

### రంగాపురం లోపొలం పిలుస్తోంది

## కార్యక్రమంలో ఘనజీవామృతం

### మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** పులివెందుల మండలం పెద్ద రంగాపురం గ్రామపంచాయతీలో రైతు పవన్ కుమార్ రెడ్డి కంది పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ కంది పంటలు తెగుళ్ల పురుగుల యజమాన్యపు పద్ధతుల్లో మెలకుల గురించి రైతులకు అవగాహన కలిగించడం జరిగింది . మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రామానుజులు చీని పంటకు సత్తవ కోసం ఘనజీవామృతం తయారీ డెమోగా చేయడం జరిగింది 100 కేజీల పేడ లో రెండు కిలోల నల్ల బెల్లం, రెండు కిలోల పప్పు దినుసులు పిండి, గుప్పెడు పుట్ట మట్టి లేదా గట్టు మట్టి తగినంత మూత్రం కలిపి నీడను వారం రోజులు ఆరబెట్టడం జరిగింది ఇది 6 నెలలు నిలువ ఉంటాది ఏ పంటకైనా పంట పెట్టే ముందు పెట్టిన తర్వాత మొక్కలు భూమి సారవంతం పెరిగి మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖసిబ్బంది బీటీఎం రాజారెడ్డి, రమాదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుభాన్ బి, మోడల్ మేకర్ యామిని లత, ,జయలత, ముని లక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొనడం జరిగింది

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యం"

### రోడ్లకు భూమి పూజ చేసిన మారెడ్డి జోగిరెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యంగా బీదనంచెర్ల నుంచి దంతలపల్లె, బీదనంచెర్ల నుంచి బోనాల రోడ్ల నిర్మాణానికి తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కట్టుబాటు వల్లే ఈ ప్రాంతానికి రహదారి వంటి కీలక సదుపాయాలు అందుతున్నాయి. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో ఈ ప్రాంత ప్రజలకు అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీదనంచెర్ల టీడీపీ నాయకుడు రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, జమ్మలమడుగు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవీ నారాయణరెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము.



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు వ్యాధి వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ అలాగే కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు,నిర్వహించారు అని డాక్టర్ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, ఉప ఆరోగ్య విద్యాధికారి మల్లయ్య, ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సినియర్ అసిస్టెంట్ నరేష్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లోబీటెక్ రవి





పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం చూపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ దర్బార్ ఏర్పాటు చేశారు ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు వంటి అంశాలను బీటెక్ రవి కి వివరించారు. ఆయన వాటిని ఓర్పుతో విని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా ముందడుగు వేశారు. ప్రజా దర్బార్కు హాజరైన స్థానిక ప్రజలు బీటెక్ రవి స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

### స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు పైన అవగాహనా మరియు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అలాగే టీబీ మరియు హేపాటేటిస్ గురించి అలాగే క్యాన్సర్ పరీక్ష లు అలాగే క్యాన్సర్ పై అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి ఈ కార్యక్రమములో చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, దంత వైద్యరాలు భవ్యశ్రీ వైద్యాధికారి డాక్టర్:బాలాజీ సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి ఆశ వర్కర్ లు లు



అంగన్వాడీ కార్యకర్తలు భాగ్య లక్ష్మి వైద్య సిబ్బంది, సిబ్బంధి పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** అధైర్య పడవద్దని ఆశాజనకంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్దామని ప్రజా దర్బార్ లో భాగంగా ప్రజలతో ఎంపీ అవినాష్ రెడ్డి మమేకమయ్యారు. బుధవారం పులివెందుల్లోని పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నందు ప్రజలు అందించినటువంటి వివిధ వివిధ వినతులను స్వీకరిస్తూ పలు సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను అభిమాన నాయకునికి తెలియజేశారు. వేముల మండల పరిధిలో పలువురు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా పార్టీలో చేరగా వారిని ఎంపీ అవినాష్ రెడ్డి స్వాగతిస్తూ అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### చెక్కభజన కళాకారులు రాష్ట్ర కార్యవర్గ గా

## కందుల రవికుమార్ ఎంపిక



కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కడప జిల్లా బద్వేల్ పోరుమామిళ్ల పట్టణంలో కళాకారుల సమావేశం బుధవారం నిర్వహించారు. చెక్కభజన కళాకారుల రాష్ట్ర కార్యవర్గం గా కందుల రవికుమార్ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేలు తాలూకా ముఖ్య అధ్యక్షులుగా రిటైర్డ్ ఎంప్లాయ్ ఈశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందినటువంటి కళాకారులు అందరికీ జీవితకాలం బీమా పథకం, అలాగే కళాకారులకు ఇళ్ల స్థలాలు పెన్షన్లు కళాకారుల కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే గుర్తింపు పొందిన కళాకారుల పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కభజన కళాకారులు, డప్పు కళాకారులు, కీబోర్డు కళాకారులు, డోలు కళాకారులు తోపాటు ఎం గురవయ్య, డిస్కో రాజా ,సుదర్శన్, శేఖర్, ప్రసాద్ రావు,గురు ప్రసాద్ ,డప్పు సుధాకర్ సౌండ్ సిస్టం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీపీ బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వైకాపా నాయకులపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి....

### టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** తెలుగు భాషకు వినలేని సేవలు అందించిన సిపి బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వైకాపా నాయకుల పై క్రిమినల్ కేస్ నమోదు చేసి చట్టపరమైన తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కడప ప్రెస్ క్లబ్ నందు విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడపలో వైసిపి నాయకుల అరాచకాలు శృతి మించుతున్నాయని మండిపడ్డాడు. చింత చచ్చిన పులుపు చావలేదు అన్న రీతిలో వైసీపీ నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు. ధనార్జననే ధ్యేయంగా ఒకపక్క బ్లాక్మెయిల్ మరో పక్క ప్రభుత్వ అదికారులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వైకాపా నాయకులు వివిధ రకాలుగా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే ఇక సహించేదే లేదన్నారు. స్వార్థ ప్రయోజనాల పరమావధిగా బందిపోట్ల అవతారం ఎత్తిన వైకాపా నాయకులన్నారు. అధికారం కోల్పోయినా బుద్ధి మార్చుకొని వైకాపా నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి బ్లాక్ మెయిల్ చేస్తూ కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ అభివృద్ధికి అడ్డుపడి కూలి పని చేసుకున్న వారిని కూడా తరిమేసిన పరిస్థితి 21వ డివిజన్ కార్పొరేటర్ సుజాత, భర్త సుబ్బరాయుడు పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం కమిషన్ ఇవ్వలేదని వైసిపి కార్పొరేటర్ భర్త సుబ్బరాయుడు కక్షతికి దిగజారదన్నారు. ఇటువంటి చీడపురుగులను నగర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బోసం శిలాస్, టిఎన్ఎస్ నాయకులు భరత్ సింహా, సిద్ధార్థ రాయల్, మహేష్, అక్షయ్ కుమార్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన

## కార్యదర్శిగా తొండంనాటి ప్రశాంత్



కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** 10వ రాష్ట్ర మహాసభలు విజయవాడ కేంద్రంగా ఏపీ ఎన్జీవో హెూం లో మూడు రోజులు పాటు జరిగిన నేపథ్యంలో 12,13,14 తేదీలలో మొదటి రోజు విద్యార్థుల ప్రదర్శన బహిరంగ సభ, రెండవ రోజు ప్రతినిధుల సభ, మూడవరోజు నూతన కార్యవర్గం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. మూడవరోజు నూతన కార్యవర్గం సమావేశంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ - ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పుల్లంపేట మండలం. అనంతసముద్రం గ్రామానికి చెందిన తొండంనాటి ప్రశాంత్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు ప్రశాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన వెనుతుర్ల రవిశంకర్ రెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో నిస్వార్థంగా, ఎక్కడ నాపై ఆరోపణలు లేకుండా విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, విభజన హామీలు సాధన కోసం. అనేక పోరాటాలు చేశానని ఈ తొమ్మిది సంవత్సరాలు కాలంలో రవి శంకర్ రెడ్డి గారి అండదండలతో ఈరోజు ఈ స్థాయికి రావడం చాలా సంతోషం అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగా పరీక్షణకై నిరుద్యో సమస పరిష్కారానికై పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

## కాంట్రాక్టర్ను కమీషన్ అడగలేదు..

### కూలీలను బెదిరించలేదు

### వైయస్సార్సీపి 21వ డివిజన్ ఇంచార్జి మోత్కూరు సుబ్బరాయుడు



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కడప నగరంలోని సి.పి.బ్రౌన్ గ్రంథాలయం అదనపు గదుల నిర్మాణ వనులు చేస్తున్న కాంట్రాక్టర్ను రూ.6 లక్షలు కమీషన్ డిమాండ్ చేయలేదని, అక్కడ కూలీ వనులు చేస్తున్న కూలీలను బెదిరించలేదని, తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని 21వ డివిజన్ కార్పొరేటర్ సుజాత, డివిజన్ ఇన్చార్జి మోతుకూరి సుబ్బరాయుడు లు పేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగా సిపి.బ్రౌన్ గ్రంథాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ 21వ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని అధికారుల సహకారంతో అనేక మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. రాజకీయ ప్రేరేపణ వల్లే తమపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. సిపి.బ్రౌన్ గ్రంథాలయం అదనపు గదుల నిర్మాణ పనుల కోసం 30 మంది కూలీలను కాంట్రాక్టర్ తీసుకొచ్చి వారికి తాత్కలిక గుడిసెలు ఏర్పాటు చేసి ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని పేర్కొన్నారు. కనీసం బాత్రూములు, వాష్రూములు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో కూలీలు రోడ్డుపైనే బహిరంగంగా మూత్ర, మలవిసర్జన చేయడం, స్నానాలు చేయడం, దుస్తులు ఉతకడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉండేదన్నారు. రోజూ పెద్ద సంఖ్యలో మార్నింగ్ వాక్కు వస్తున్న వాకర్స్ కూడా పలు ఇబ్బందులకు గురై వాకింగ్ కు రావడం లేదన్నారు. ఇదే విషయాన్ని నగర పాలక సంస్థ అధికారులకు, ప్రైవేటు స్థల యజమానికి కూడా తాము ఫిర్యాదు చేశామన్నారు. దీంతో స్థల యజమాని వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారే తప్ప, తాము కూలీలను దౌర్జన్యంగా బెదిరించి ఖాళీ చేయించలేదన్నారు. కాంట్రాక్టర్ కమీషన్ ఇవ్వకపోవడంతోనే కూలీలను బెదిరించి అక్కడి నుంచి పంపి వేశామని ఆరోపణ చేయడం దారుణమన్నారు. తమను రాజకీయంగా ఎదుర్కొవాలే గానీ తప్పుడు ఆరోపణలు చేసి అక్రమ కేసులు పెట్టడం భావ్యం కాదన్నారు. ఈ సమావేశంలో కల్యా సుధాకర్, పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి మండల కన్వీనర్ ను పరామర్శించిన తులసిరెడ్డి



వేంపల్లెకదిలించే వార్త/ సెప్టెంబర్ 17: టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డిని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవల టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కంటికి చికిత్స చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకోవడం జరిగింది. ఈనేపథ్యంలో బుధవారం రామమునిరెడ్డి ఇంటికి తులసిరెడ్డి వెళ్లి కంటి చికిత్సకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈయన వెంట కాంగ్రెస్ నేతలు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చెన్నకేశవలు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యలో విద్యార్థులు నైపుణ్యం సాధించాలి

## పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** సాంకేతిక విద్య పూర్తి చేసిన యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయాని కాబట్టి సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కందుల ఓబుళరెడ్డి చారిటిస్ ఐటిఐలో 2023 - 2025 విద్య సంవత్సరంలో చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి హజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రాణించిన ప్రతి విద్యార్థికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు వస్తాయాని చెప్పారు. సాంకేతిక విద్యా చదివిన విద్యార్థులు పరిశ్రమలు కూడ పెట్టుకోవచ్చు అన్నారు. స్వయం ఉపాధి అనేది ద్వారా ఆదాయం పొందవచ్చు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్ది, యువతకు మెరుగైన ఉద్యోగాలు పొందడంలో సాంకేతిక నైపుణ్యాలు విద్యా డిగ్రీల మాదిరిగానే ఉంటాయాని చెప్పారు. విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడానికి పారిశ్రామిక శిక్షణా సంస్థలతో పాటు ఐటీఐలు స్థాపించినట్లు చెప్పారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు మాట్లాడుతూ ఐటిఐలో విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇంజనీరింగ్ మరియు నాన్-ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం వలన ఐటిఐ కోర్సులు గ్రామీణ విద్యార్థులలో బాగా ప్రాచుర్యం పొందినట్లు చెప్పారు. ఐటిఐల ప్రధాన లక్ష్యం యవతకు స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించడంతో పాటు పరిశ్రమలకు అత్యున్నత నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను అందించడేమే అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామీణ ప్రాంతమైన వేంపల్లెలో కందుల ఓబుళరెడ్డి ఐటిఐని స్థాపించినట్లు చెప్పారు. కందుల ఓబుళరెడ్డి ఐటిఐలో శిక్షణ పొందిన చాల మంది యువత ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. అనంతరం ఆయా ట్రెడ్ లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తులసిరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఐటిఐ కళాశాల తరుపున తులసిరెడ్డికి అధ్యాపకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపకులు చంద్రశేఖర్, ఉత్తమారెడ్డి, ప్రభాకర్ నాయుడు, వెంకట రెడ్డి, మార్కయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా పెండింగ్ డిఏలను చెల్లించాలి

## ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి.



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి మేలు జరగలేదు, డి ఎ లు పేరుకుపోయాయి, డి ఎ బకాయిల కోసం ప్రభుత్వ ఉద్యోగులు కోర్టుకు ఎక్కారు, పి ఆర్ సి ఊసే లేదు, ఉద్యోగి జీతం పెరిగి మూడేళ్లు అవుతుంది, రెండువేల ఇరవై మూడు జూలై నుండి అమలు చేయాల్సిన పీఆర్సీ కి ఇప్పటివరకు కమిటీ వేయలేదు,ఇటువంటి పరిస్థితుల్లో పెరిగిన ధరలను సగటు ఉద్యోగి తట్టుకోవాలి అంటే వెంటనే పెండింగ్ లో ఉన్న మూడు డీఏ లను ఈ దసరా కు విడుదల చేయాలని, పీఆర్సీ కమీషన్ ను ఏర్పాటు చేయాలని, వారికి కార్యాలయం సిబ్బందిని కేటాయించాలని , పీఆర్సీ కమిటీ ఆలస్యం జరుగుతుంది కాబట్టి ఇరవై ఏడు శాతం మధ్యంతర భృతిని జూలై ఒకటి రెండు వేల ఇరవై మూడు నుండి చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ వెంకట జనార్ధన రెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి పల్లె మదన్మోహన్ రెడ్డి బి ఖాదర్ బాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# రామిరెడ్డిపల్లెలో గ్రామదర్శిని బహిష్కరించిన రైతులు



వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** రెవెన్యూ అధికారులు రామిరెడ్డిపల్లెలో చేపట్టిన గ్రామదర్శిని సదస్సును రైతులు బహిష్కరించారు. బుధవారం మండలంలోని రామిరెడ్డిపల్లె గ్రామంలోని గ్రామ సచివాలయంలో రెవెన్యూ అధికారులు గ్రామదర్శిని సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామదర్శిని సదస్సుకు హజరైన రైతులు తాహసిల్దారుపై విరుచుకుపడ్డారు. రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రెవిన్యూ సమస్యలు పరిష్కరించడంలో వ్యవహరిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేయని అధికారులు బయటికి వెళ్లి పోవాలని రైతులు ఆందోళన చేశారు. రెవిన్యూ సదస్సుకు హజరైన తాహసిల్దారు హరినాథ్ రెడ్డిని, రెవెన్యూ సిబ్బందిని గ్రామ సచివాలయం నుండి రైతులు బయటికి పంపించారు. అలాగే గ్రామ సచివాలయాలనికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. రెవిన్యూ సమస్యలు పరిష్కారించని తాహసిల్దారు, విఆర్ఓ పై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణించాలన్న

# కూటం ప్రభుత్వం నిర్ణయాన్ని నివసిస్తూ.....

## విద్యార్థి విభాగాల నాయకులు




కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 17: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త గారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, వైస్సార్సీపీ కమలాపురం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి, వైస్సార్టియుసి జిల్లా అధ్యక్షులు జాషువా, వైస్సార్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందీప్ రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, కడప నగర వైస్సార్సీపీ విద్యార్థి విభాగం ఉపాఅధ్యక్షులు జబ్బార్, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** గర్భవతులు ప్రసన సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రతి నెల వైద్య పరీక్షలను చేయించుకోవాలని డాక్టర్ పృధ్వీ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని సచివాలయ - 8 పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ స్వస్తనారి స్వసేక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ ప్రాంతంలో ఉన్న మహిళాలకు చిన్నారులకు వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పృధ్వీ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను తప్పకుండా వేయించాలని కోరారు. పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని చెప్పారు. వాతావరణ మార్పులు వలన ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపిస్తున్నట్లు చెప్పారు. కాబట్టి వ్యాధులపై అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. ఎక్కువగా మహిళాల్లో గర్భాశయ క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయాని వాటి పట్ల కూడ జాగ్రత్తలు వహించాలని కోరారు. బిపి, షుగర్, రక్తహీనత పరిక్షలను ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచితంగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్ చార్జ్ షేపుల్లా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా బేగం, ఎంపిహెచ్ఇఓ ఫకృద్దీన్, సూపర్ వైజర్ అరుణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, సిహెచ్ఓ బసయ్య, కళావతి, ప్రియా, ఎఎన్ఎం శివజ్యోతి, ఆశాలు, మహిళాలు పాల్గొన్నారు.

# మతమార్పిడి చేసి ఉద్యోగాలు పంచిన ఆర్సీఎం డయాసిస్ యాజమాన్యం,

# అనకర్ల ఓబులమ్మ, పివీ వసంత కుమారీ లను వెంటనే అరెస్ట్ చేయాలి...



కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 17: పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆఫీస్ నందు. ఆర్.సి.యం ఉపాధ్యాయ పోస్టులు అక్రమాలకు పాల్పడిన వారి పైన వినతి పత్రం సమర్పించి అనంతరం ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్, రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు,మాట్లాడుతూ అవినీతి అక్రమమాలకు పాల్పడుతున్నారని వారి పైన విచారణ జరిపించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.కడప జిల్లా ఉలిక్కిపడే వార్త బయటపడిందని టీచర్ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తూ, మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపణలు విపరీతంగా గుసగుసలాడుతున్నాయి. నియామకాల ముసుగులో జరుగుతున్న ఈ రహస్య కుతంత్రం ప్రజల్లో ఆగ్రహం రగల్చేస్తోందని హిందువులను క్రైస్తవ మతంలోకి మార్చి ఉద్యోగాలుబీసీ-బీ వర్గానికి చెందిన పీ.వి. వసంతకుమారిని మతం మార్పించి బీసీ-సీ కోటాలో టీచర్ ఉద్యోగం ఇచ్చారు. నియామకానికి మూడు నెలల ముందు అనకర్ల ఓబులమ్మను కూడా హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోకి మార్చి బీసీ-సీ కింద నియామకం కల్పించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి సహకరించిన అప్పటి డీఈవోలు అనురాధ, మీనాక్షి, డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, ఏడి మునీర్ ఖాన్ జూనియర్ అసిస్టెంట్ నిఖిలేష్ ,సాయి లను విచారించి వెంటనే అరెస్టు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇంతటితో ఆగకుండా, రెండో జాబితాలో మరింతమందిని మతం మార్చి ఉద్యోగాల వలలో బంధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

### ప్రజల్లో ఆగ్రహం, ప్రభుత్వం మౌనమేనా?

ఉద్యోగం పేరుతో భవిష్యత్తు కోసం పోరాడుతున్న నిరుద్యోగుల కలల్ని నాశనం చేస్తూ వారిని మతమార్పిడులకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజలు మండిపడుతున్నారని ఈ సంఘటనలు వెలుగులోకి రావడంతో నిరుద్యోగులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ అక్రమాల వెనక కడప దయాసిస్ డిజియం ఫాదర్ చెట్టూరు జాన్సన్, దయాసిస్ ప్రొక్రేటర్ ఫాదర్ సంబటూరు సురేష్ మరియు ప్రభుత్వ అధికారులు ఉన్నారని వారిపై ప్రత్యేక దర్యాప్తు చేసి, విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడిన ఈ కుట్రపై చర్యలు తీసుకోవాలని ప్రజలు గళమెత్తుతున్నారు. ఈ ఉపాధ్యాయ పోస్టులో ఉపాధ్యాయుడైనటువంటి సంబుటూరు రవీంద్ర బీఈడీ కాలేజీ చదువుతున్నట్టు సెలవులపై ఉంటూ ఏనాడు కాలేజీకి వెళ్లకుండా మరియు కమలాపురం బాలరాజ్ కి ఎయిడెడ్ కాలేజీలో పనిచేసిన అనుభావాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ పద్ధతిలో రోస్టర్ ను తయారు చేయించి తమకు అనుకూలమైన వారికి ఉద్యోగాలు ఇప్పించిన వీరి అవినీతిపై మరియు వారి ఆస్తులపై విచారణ జరిపించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆర్జేడి ని స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్ జె డి ని కోరుతున్నాం. ఉద్యోగం కోసం ధైర్యంగా పోరాడుతున్న అభ్యర్థులని ఆశలతో మసకబార్చడం మాత్రమే కాదు, మతం మారితేనే ఉద్యోగం వస్తుందని బలవంతపెట్టే విధానమేంటి అంటూ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారని ఉద్యోగం పేరుతో మతమార్పిడి చేసి ప్రజాస్వామ్యం పేరుతో మోసంచేసిన దీనికి బాధ్యులెవరో లోతుగా పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చట్టపరమైన జ్ఞానం సామాజిక బాధ్యత..

## అన్నమయ్య జిల్లా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు..

అన్నమయ్య జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో చట్టపరమైన జ్ఞానం పెంచి, సామాజిక బాధ్యతాభావం బలపరచాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మార్గదర్శకత్వంలో పోలీసులు, శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాయి. పాఠశాలలు, కళాశాలల్లో జరిగిన ఈ చైతన్య కార్యక్రమాలు విద్యార్థుల్లో విశేష స్పందనను రేకెత్తించాయి.

### విద్యార్థుల భవిష్యత్తు భద్రంగా..



ర్యాగింగ్, బాల్యవివాహాలు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ వంటి అంశాలు జీవితాన్ని నాశనం చేస్తాయనే విషయం విద్యార్థులకు వివరించారు. “చిన్న తప్పిదం %-% పెద్ద నష్టం” అనే



ఉదాహరణలతో నేరాల పరిణామాలను తెలియజేశారు.

### సోషల్ మీడియా %-% జాగ్రత్తగా వినియోగం..

తప్పుడు సమాచారం పంచడం, వదంతులు వ్యాప్తి చేయడం చట్టపరంగా నేరం అని పోలీసులు గుర్తు చేశారు. సోషల్ మీడియాను విద్యా అభివృద్ధి, జ్ఞాన పెంపు కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

### రోడ్డు భద్రత ప్రాణ రక్షణ..

హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం ప్రతి ఒక్కరి కర్తవ్యమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయమే కాక చట్టపరంగా శిక్షార్హం అని వివరించారు.

### మహిళల భద్రత %-% అందరి బాధ్యత..

మహిళలకు వేధింపులు, ఇబ్బందులు ఎదురైతే 112 నంబర్, శక్తి యాప్ ద్వారా వెంటనే సహాయం పొందాలని సూచించారు. మహిళల రక్షణ సమాజం మొత్తం బాధ్యత అని తెలియజేశారు.



### మాదకద్రవ్యాలు %-% ఆరోగ్యానికి శత్రువు..

డ్రగ్స్, గంజాయి వాడకం శారీరకంగా, మానసికంగా నాశనం చేస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. “డ్రగ్స్ అంటే డెత్” అనే నినాదంతో చైతన్యం కల్పించారు.

బెట్టింగ్ %ఊ% జూదం %-% జీవితాన్ని నాశనం చేస్తాయి..

క్రికెట్ బెట్టింగ్, జూదం వంటి అలవాట్లు ఒకసారి మొదలైతే భవిష్యత్తును చీకటిలోకి నెడతాయని హెచ్చరించారు.

చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

### సైబర్ క్రైమ్ %ఊ% వైట్ కాలర్ నేరాలు..

ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఓటీపీ/పాస్‌వర్డ్ షేరింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు. “తన వ్యక్తిగత సమాచారం %-% తనకే పరిమితం” అనే నినాదం విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి చట్టాలను గౌరవించి, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగాలి. నేరాల నుండి దూరంగా ఉంటేనే భవిష్యత్తు వెలుగొందుతుందని, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, స్పష్టం చేశారు..

# రాష్ట్ర డీజీపీ ని మర్యాద పూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ..



అన్నమయ్య జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ని. పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ నూతన ఎస్పీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డిజిపి ఎస్పీ తో మాట్లాడుతూ.. జిల్లా ప్రజల భద్రతను కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నివారణకు పటిష్ట చర్యలు, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన నిబంధనల అమలుతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేలా పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. పోలీసు వ్యవస్థ లక్ష్యం: “నేరస్థులకు కఠిన శిక్ష %-% ప్రజలకు న్యాయం” అని స్పష్టం చేశారు. నూతన ఎస్పీ హామీ: ప్రజల భద్రత, న్యాయం, శాంతి స్థాపనలో తన వంతు కృషి చేస్తానని డీజీపీ కి వివరించారు. డీజీపీ సూచనలను మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలో చట్టవ్యవస్థను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సులభంగా అందుబాటులో ఉండే పోలీసింగ్ కొనసాగిస్తానని అన్నారు.

# అంగన్వాడి అందించే పోషకారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## గర్భవతులకు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహాం

## చిన్నారులకు అన్న ప్రాసనలు

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయ కుమారి



కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** గర్భిణీలు, బాలింతలు. చిన్నారుల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాసం నిర్వహిస్తోందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయ కుమారి తెలిపారు.బుధవారం స్థానిక 1వ సచివాయలంలో సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులకు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహాం అందించడం. చిన్నారులకు అన్న ప్రాసనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 16 వరకు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు. బాలింతలు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకే పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు గర్భం దాల్చిన తర్వాత క్రమం తప్పకుండా వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశా కార్యకర్తలు. వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా స్నేహితుల్లో ఆణిముత్యం హెచ్ఎం తేరాప్రసాద్

## ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభినందన




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** నా స్నేహితుల్లో ఆణిముత్యం మానవుడు గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హెచ్ఎం తేరా ప్రసాద్ విద్యా రంగానికి ఆదర్శప్రాయులని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభినందించారు. బుధవారం ఏలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన హెచ్ఎం తేరా ప్రసాద్ ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు ఆయన కార్యాలయంలో కలిశారు హెచ్ఎం ను శాలువా బొక్కె లతో ఎమ్మెల్యే సత్కరించారు

# దేవమ్మ దేవి ఊరిదేవర గ్రామ మహోత్సవం పాల్గొన్న ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు...



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కనేకల్ మండలం గోపాలపురం గ్రామంలో దేవర సందర్భంగా దేవమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖంగా ఉండాలని కోరుకున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు... ఈ కార్యక్రమం కనేకల్ మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది..

# విదేశీ అవకాశాల వైపు నర్సింగ్ విద్యార్థులకు కొత్త అడుగు జర్మన్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రారంభం”

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళ శేశాద్రి




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కడప రిమ్స్ లో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ అమలు చేయనుంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళ శేశాద్రి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ “జర్మన్ భాషా శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త అవకాశాలు తెరుస్తుంది. జర్మనీలో నర్సింగ్ రంగంలో మంచి డిమాండ్ ఉంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందగలరు” అని పేర్కొన్నారు.నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఏపీ ఎస్ ఎస్ డి సి మన సంస్థను ట్రైనింగ్ ఏజెన్సీగా నియమించింది.



సుమారు 8%-%10 నెలల పాటు జర్మన్ భాషా శిక్షణ (ఏ వన్, ఏ టు,బి వన్ ,బి టు స్థాయిల వరకు) సర్టిఫైడ్ ట్రైనర్లు అందిస్తారు. విద్యార్థులు భాషలో నైపుణ్యం సంపాదించి జర్మన్ హెల్త్‌కేర్ రంగంలో ఉద్యోగాలు పొందేలా సన్నద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
గురువారం- 18 - సెప్టెంబర్- 2025

## రిమ్స్ రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కడప నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్ కుమారుడు ముస్తఫా జన్మదినాన్ని పురస్కరించుకొని రిమ్స్ రోగులకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంపాదనలో 10శాతం పేదలకు ఖర్చు చేస్తే దేవుడి ప్రతిఫలం తప్పకుండా ఉంటుందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. జన వికాస్ సంస్థ ద్వారా గత 16 సంవత్సరాల నుంచి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పివి రమణ, శివ, గౌస్, ప్రతాప్, లోకేష్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల జీవితాలతో చలగాటం తగదు




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ఆటో కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షులు జాషువా నగర అధ్యక్షులు నాగరాజు లు మండిపడ్డారు. బుధవారం ఈ సందర్భంగా కడపలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము ఉచిత బస్సు పథకాన్ని ఏమాత్రం వ్యతిరేకించడం లేదన్నారు. అలాంటిది ఆటో కార్మికులను ఆదుకోవాల్సిందిపోయి వారి జీవితాలు రోడ్డున పడేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుతం వాహనమిత్ర పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉచిత వైద్యాన్ని పేదలకు దూరం చేసే పనులు చేపట్టడం దారుణమన్నారు. 15 వేల రూపాయల ఆర్థికసాయంతో ఆటో కార్మికుల కడుపు ఎలా నిండుతుందో చెప్పాలన్నారు. తొలుత ఆటో కార్మికుల పిల్లలకు ఉచిత చదువులు చెప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేటు ఫైనాన్స్ యాజమాన్యాలు ఆటో కార్మికులపై ఓడీలు పెడితే వైఎస్సార్ టీయూసీ ఊరుకోదని హెచ్చరించారు. అలాగే వాహనమిత్ర పథకం అమలుపై సవాలక్ష ఆంక్షలు విధించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పథకానికి సంబంధించిన పత్రాలు సమర్పించాలంటే రూ. 20%-%30 వేలు ఖర్చవుతుందన్నారు. అలాగే ఆటో కార్మికుల జరిమానాలు మూడు రెట్లు పెంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. ఉచిత బస్సు స్థానంలో ఉచిత వైద్యం, విద్య ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వాహనమిత్ర పథకంలోని నిబంధనలు సడలించి ప్రతి ఆటో కార్మికుడికి వర్తించేలా చూడాలని, లేనిపక్షంలో వైఎస్సార్ టీయూసీ అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## డిఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్..

**ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం సాయంత్రం డిఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు.**

**అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.**



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన అమరావతిలో మెగా డీఎస్సీ - 2025లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా నుంచి 45 బస్సులు ఏర్పాటు చేశామని, అందులో అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు మొత్తం 2,100 మంది వరకు అమరావతికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని పీవీకేకే కళాశాల నుంచి గురువారం ఉదయం అమరావతికి బస్సులు బయలుదేరడం జరుగుతుందని, అక్కడ అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసుకుని బయలుదేరుతారన్నారు. అనంతపురం నుంచి గుత్తి, డోన్, కర్నూలు, దోర్నాల, నరసరావుపేట మీదుగా గురువారం సాయంత్రానికి గుంటూరు చేరుకునేలా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి డిఈఓ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## అంగీకార్ - 2025 కరపత్రాలను ఆవిష్కరించిన చేసిన జిల్లా హౌసింగ్ అధికారిణి శ్రీమతి శైలజ



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** అంగీకార్ - 2025 కు సంబంధించిన కరపత్రాలను నేటి బుధవారం జిల్లా హౌసింగ్ శాఖ జిల్లా అధికారిణి శ్రీమతి ఎం. శైలజ స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

### అంగీకార్ 2025 కార్యక్రమ వివరాలు







నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడంలో భాగంగా అర్బన్ 2.0 పథకం పై అవగాహన పెంచడానికి ఉద్దేశించినదే అంగీకార్ 2025 కార్యక్రమం ఈ కార్యకమం 17 సెప్టెంబర్ నుండి 31 అక్టోబర్ 2025 వరకు జరుగును. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుంది ఇంటి నిర్మాణం పూర్తికాగానే సూర్యగర్ యోజన పథకం క్రింద సబ్సిడీపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి, సౌర విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చూస్తారు. ఇందుకోసం అవసరమైన అవగాహన మరియు సహకారం అందించటం. అసంపూర్తిగా ఉన్న ఇంటికి సంబందించిన లబ్ధిదారుని కలిసి ఇల్లు పూర్తి అగు విదంగా సహాయ సహకారాలు అందించటం. ఇల్లు పూర్తయిన లబ్దిదారులను దసరాపండుగ పర్వదినాన గృహప్రవేశాలు చేయించటం. ఔట్లలో లబ్దిదారులకు హెల్త్ క్యాంప్స్ ఇన్వహించటం లేఔట్లలో మొక్కలు నాటి పెంచేలా ప్రోత్సహించటం. తడిచెత్త పొడిచెత్త పై అవగాహన కల్పించటం. ఈ కార్యక్రమములో మేనేజర్ ఖాసీం, శ్రీమానారాయణ, విజయ భాస్కర్ మరియు రామ మూర్తి లు, సహాయక ఇంజనీర్లు,లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సీఎస్ కు ఆహ్వానం.



విజయవాడ, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను టీటీడీ అధికారులు, వేద పండితులు ఆహ్వానించారు. బుధవారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ అదనపు ఇఓ వెంకయ్య చౌదరి, వేద పండితులు సీఎస్ ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందించి వేద మంత్రాలతో ఆశీర్వాదం అందించారు. ఈ నెల 24 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ సందర్భంగా టీటీడీ అధికారులు సీఎస్ కు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ టిటిడి అధికారులను ఆదేశించారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభం










అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభోత్సవం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమావేశ భవనంలో జరగగా, ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయశ్రీ, సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా.సుబ్రహ్మణ్యం, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డా.డేవిడ్ సెల్వంరాజు, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు చేయాలని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతం లో ఎక్కువగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పార్లమెంట్ పరిధిలో ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. - ఈ సందర్భంగా డియంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, ఆరోగ్య ఉప కేంద్రాలలోనూ, కమ్యూనిటీ ఆసుపత్రులలో, ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు మరియు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. - ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్, డిసిహెచ్ఎస్, ఐసిడిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. - ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కోసం ఏర్పాటు చేసిన హెల్త్ ఎగ్జిబిషన్ ను ఎంపీ మరియు అధికారులు సందర్శించి సంతృప్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి డా.శ్రీనివాసులు, డా.హేమంత్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి మల్లికార్జున, డా.యుగంధర్, డా.అనుపమ, డా.విష్ణుమూర్తి, డా.శ్రీనివాసరెడ్డి, డా.గంగాధర్ రెడ్డి, డా.సుమన, డెమో త్యాగరాజు, నాగరాజు, గంగాధర్, ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రామకృష్ణ, డిప్యూటీ ఆర్ఎంఓ డా.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు....

















అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం గుత్తి రోడ్డు లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , జడ్పీ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న , విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మౌళి ఆచారి తదితరులు పాల్గొన్నారు. మొదట ముఖ్య అతిథులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపంలో జరిగిన సదరు జయంతి కార్యక్రమంలో భాగంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలను సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రజలందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవ శిల్పిఅయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని, సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి, శిల్ప శాస్త్ర, ఇంజనీరింగ్, నిర్మాణ రంగాలకు ప్రేరణ అయిన శ్రీ విశ్వకర్మభగవానుని జయంతి వేడుకలను నేడు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారని ఎంపీ లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని అలాగే పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు వివిధ దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశాడని విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తారని చరిత్ర ద్వారా తెలియ వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశ్వకర్మ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అనేక విధాలుగా పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నదని అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకమును అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ పథకం సాంప్రదాయ కళాకారులకు ఎంతగానోఉపయోగపడుతుందని తద్వారా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు.విశ్వబ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే బిసి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగగా తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఈ విశ్వకర్మ పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. శ్రీ విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొని చేతి, కులవృత్తుల నాణ్యత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని పేర్కొన్నారు. విశ్వకర్మ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్పా, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. అలాగే తాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా కర్మాగారాలు మరియు పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్, వాళ్ళ మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తుల వారు ,హస్త కళాకారులు , మెకానికులు, గోల్డ్ స్మిత్తులు, వెల్డర్లు పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు తదితర వారందరూ ఆయనను భగవంతుడుగా కొలుస్తారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను పనిముట్లను పూజిస్తారని అలాగే రైతులు తమ నాగళ్ళు ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాలలో విశ్వకర్మ జయంతి వేడుకలు ప్రాముఖ్యత కలిగినదని, పారంపరిక కలలను వృత్తులను కాపాడుకోవాలని అనుకునే వారందరికీ విశ్వకర్మ శాశ్వత స్ఫూర్తిదాతగా నిలుస్తున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలనీ విశ్వ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో విశ్వకర్మ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా వేద, పురాణ, శిల్పశాస్త్ర గ్రంధాలలో విశ్వకర్మ ఉల్లేఖనలు, ఆయన యొక్క విశ్వ జనీన ప్రాధాన్యతను చాటి చెబుతున్నట్లు తెలిపారు. విశ్వకర్మ చేసిన పనులు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. దేవతల మందిరాలు, యజ్ఞ వేదికలు, రథాలు,మండపాల నిర్మాణాలు లాంటి అనేక పనులు చేసి విశ్వకర్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు విశ్వకర్మ ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీల సాంప్రదాయ నృత్య రూపకం ఆహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి , బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ. బాలకొండయ్య, అర్బన్ తాసిల్దార్ హరిప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి , ఎస్సార్ నాగభూషణం, సరిపుటి రమణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. పలువురు బీసీ సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం , బిసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఎదగాలి

**టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**

**మెరుగైన పారిశుద్ధ్యం అమలు చేయాలి**












చిలమత్తూరు, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను, త్రాగునీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, విద్యార్థుల భోజనపు గదిని, పాఠశాల ఆవరణము మరియు మైదానాలను కలియతిరిగి పాఠశాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యా బోధనపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన, ఇతర సౌకర్యాలు బాగానే ఉన్నట్లు విద్యార్థులు కలెక్టరుకు తెలిపారు. కళాశాలలో ఏయే తరగతులు ఉన్నాయి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ను ప్రశ్నించగా... సదరు పాఠశాలలో ఐదు నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ శ్రేణి వరకు ఉందని, 1100 మంది విద్యార్థులు ఉన్నారని, దాదాపు 35 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు ప్రిన్సిపల్ వివరించారు. సదరు కళాశాల స్వచ్ఛ ఆంధ్రకు నామినేట్ చేయబడిందని... పారిశుధ్యన్ని పక్కాగా అమలు పరచాలని... కళాశాల తరగతి గదులు, ఆవరణ, వంట గదులు, బాత్రూములు, టాయిలెట్లు, కళాశాల పరిసరాలన్నింటిలో మరింత మెరుగైన పారిశుద్ధాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
తెలుగు దినపత్రిక
గురువారం- 18 - సెప్టెంబర్- 2025

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించండి

## ప్రెస్ అకాడమీ చైర్మన్ కు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి



విజయవాడ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం అకాడమీ చైర్మన్ ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి ఓ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి.. సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ తో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హత గల జర్నలిస్టులందరికీ వెంటనే నూతనంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ఉమ్మడి అనంతపురం జిల్లా జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. ఇందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ స్పందిస్తూ త్వరలో అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రధాన మంత్రి బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోండి

## జల్లిపల్లి ఏపీజీబీ మేనేజర్ పెద్దన్న



కూడేరు , **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జల్లిపల్లి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పెద్దన్న ప్రజలకు సూచించారు. బుధవారం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి బీమా యోజన పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ పెద్దన్న ,ఏపీజీబీ రీజినల్ ఆఫీస్ అధికారి రెడ్డప్ప మాట్లాడారు . ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , ఆటల్ పెన్షన్ యోజన పథకాలు ఉన్నాయని వారు ప్రజలకు తెలియజేశారు. తక్కువ ప్రీమియంతో భీమా చేసుకోవచ్చన్నారు .కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణంరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి








విశాఖపట్నం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలపై బుధవారం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్కి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పుష్పగుచ్ఛం అందించి హార్దిక స్వాగతం పలికారు. అనంతరం ఆయన సభను ఉద్దేశించి ప్రసంగించారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ "కార్యక్రమం లో డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి







అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ "కార్యక్రమం లో భాగంగా అనంతపురం లోని జే ఎన్ టీ యు ,యన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో క్యాంపస్ డిస్పెన్సరీ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి ప్రారంభించారు , ఈ రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి సి హెచ్ ఎస్ డా డేవిడ్ సెల్వం రాజు ,డాక్టర్ అనుపమ జేమ్స్, ప్రొఫెసర్ మమత , డా శ్రీనివాస రెడ్డి డెమో త్యాగరాజ్ , రమణ , పాల్గొన్నారు.

# రేవూరి ప్రకాష్ రెడ్డిని విమర్శించడం చల్లా ధర్మారెడ్డికి సరికాదు

## తక్షణమే ధర్మారెడ్డి క్షమాపణ చెప్పాలి

## అర్షం అశోక్ డిమాండ్



ఆత్మకూరు/ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత 2023 డిసెంబర్ 7న ప్రారంభమైన ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యంలో మొదటిగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ అన్నారు,బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించడం సరికాదన్నారు, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, ఇప్పుడిప్పుడే గాడినపడుతోందని అశోక్ పేర్కొన్నారు,పదేళ్లలో ప్రజలకు ఏమీ చేయకపోగా రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకొని దయ్యాల్లా వికటాట్టహాసం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మచ్చలేని నాయకుడని, మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచి నర్సంపేట అభివృద్ధిని ముందు బాటలో నడిపించారన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరకాల నియోజవర్గం రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ ప్రజలకు కాంగ్రెస్ పథకాలు, రైతు సంక్షేమ పథకం, జిల్లాలో ఈ పథకం కింద ,1,57,000 మంది రైతులకు రూ, 165 కోట్లు బ్యాంకు కథలో నేరుగా జమ చేశారు భూభారతి, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మకూరు మండలంలో 412 గృహాలు లబ్ధిదారుకు మంజూరు చేశారు, నూతన రేషన్ కార్డులు, 1136 లబ్ధిదారులకు మంజూరు చేశారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరు రేవూరి ప్రకాష్ రెడ్డిని విమర్శించడం ధర్మారెడ్డి ఖబర్దార్ అని అగ్రహం వ్యక్తం చేశారు, రేవూరిపై చేస్తున్న విమర్శలు బాధ్యత రహితానికి నిదర్శనం నీవు ప్రజా ప్రతినిధిగా పనికిరావు,వ్యాపారవేత్త పనికి వస్తావు, అభివృద్ధి పేరుతో, కాంట్రాక్టుల పేరుతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్న ఘనత మీది, ఏ అవినీతికి పాల్పడని స్థానిక ఎమ్మెల్యే పై మీరు విమర్శించే స్థాయి కాదని, ఎద్దేవా చేశారు, కెసిఆర్ కుటుంబం మీ రాజకీయ లబ్ధి కొరకు విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు, ఊరుకునే ప్రసక్తి లేదు, నియోజవర్గానికి వచ్చినట్లయితే, ఉరికిస్తు కొడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలని అర్షం అశోక్ డిమాండ్ చేశారు.

# కులవృత్తి గొప్పతనాన్ని, వైభవాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం..!

## విశ్వకర్మ జయంతి వేడుకలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతను మూలపురుషుడు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం.. సామంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. భగవంతుడు శివుని త్రిశూలం, ఇంద్రుని వజ్రాయుధం మరియు విష్ణువు యొక్క సుదర్శన చక్రంతో సహా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలకు సృష్టికర్త అని అనేక గ్రంధాల్లో విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందనినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ.. వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలోకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా.. లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ.. సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ వీరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథులతో కలిసి.. పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి ఎస్ డి సి రామసుబ్బయ్య బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి జిఎండిఏపి నాగరాజు డి ఎస్ డి ఓ ఉదయభాస్కర్ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** భారత ప్రధాని భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అనంతపురం నగరంలో స్థానిక గడియార స్తంభం దగ్గర మెగా రక్తదాన శిబిరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.నగరంలో కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వారు దేశ ప్రజలకు నా జన్మదిన సందర్భంగా ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని వారు సూచన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు అనంతపురం నగరంలో రక్తదాన శిబిరం నిర్వహించామని ఈరోజు వారి జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా కొన్ని లక్షల మంది రక్తదానం ఇచ్చారని, అలాగే సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతిరోజు సేవా కార్యక్రమాలు ఉంటాయని ఒక రోజు మెడికల్ క్యాంపు, స్వచ్ఛభారత్,మొక్కలు నాటు కార్యక్రమం ఇలాగా గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలు ఉంటాయని, ఈరోజు ప్రపంచ దేశాలు దివాలా తీస్తున్న, కొన్ని దేశ అధ్యక్షులుని ఆ దేశ ప్రజలు మారుస్తున్న మన భారతదేశంలో 140 కోట్ల మంది ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని ఇలాంటి ప్రధానమంత్రి మనకు ఉండడం మన అందరి అదృష్టమని, భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువు గా నిలిపే ప్రయత్నంలో వారు నిరంతరం శ్రమిస్తూ ఉన్నారని మనందరం కూడా స్వదేశీ వస్తువులను వాడుతూ మన దేశం బలమైన ఆర్థిక శక్తిగా మారేలా మనం అందరూ కూడా వ్యక్తిగతంగా స్వదేశీ వస్తువులు కొనాలని ఒక సంకల్పం తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్, రత్నమయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, లలిత్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, జగన్మోహన్, పైల నరసింహయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు,మారుతి గోవింద్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, మల్లేశ్వరి, చైతన్య, అయ్యన్న, దినేష్ రెడ్డి భీమ్ శేఖర్ యువ మోర్చా నాయకులు సూర్య ప్రకాష్,అజేష్ యాదవ్, దామోదర్, తేజేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మనోహర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, రాజేష్, చంద్రమోహన్ రెడ్డి, తరుణ్ కుమార్,చిరంజీవి, చక్రధర్ యాదవ్, అనంత కుమారి చంద్రకళ, మల్లేశ్వరి, గిరిజా కుమారి, సాయినాథ్ రెడ్డి,ఓబిరెడ్డి,శ్రీనాథ్, శివ, ఆనంద్, వీరాంజనేయులు,నాగరాజు, రవికుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సర్వజన హాస్పిటల్ లో సిపర్ స్ కార్మికుల మూడు నెలల బకాయి వేతనాల పైన

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం









అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** గవర్నమెంట్ హాస్పిటల్, సూపర్ సిస్టర్ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న సిఫర్స్ కార్మికుల మూడు నెలల బకాయి వేతనాల కోసం సర్వజన హాస్పిటల్ ముందర కార్మికులు భిక్షాటన చేయడం జరిగినది భిక్షాటనకు సంబంధించి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటనారాయణ ముత్తుజ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు వారు మాట్లాడుతూ సర్వజన హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోగా సంవత్సరాల తరబడి ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా ఈపీఎఫ్ ఈఎస్ఐ డబ్బుని దళారీల దోచేస్తున్నారని 300 మంది పైగా గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ స్పెషాల హాస్పిటల్ లో విధులు నిర్వహించే చోట కేవలం అరాకొర కార్మికులతోనే ఎట్టిచాయకులు చేయించి వారి పేరు మీద వస్తున్న డబ్బును దోచేస్తున్నారని కార్మికుల సమస్యల పైన జిల్లా కలెక్టర్ గాని సూపర్నెంట్లు గానీ జోక్యం చేసుకోవడం చాలా బాధాకరమని కనీసం కార్మికులకు పనిముట్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఏజెన్సీ వారు ఉన్నతాధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదంటూ ఇప్పటికైనా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా ఇవ్వకపోతే రేపటి నుంచి దసలవారు ఆందోళన పోరాటాలు చేపడుతూ సోమవారం నాడు కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేపడతామని కేంద్ర పార్లమెంట్ సభ్యుడు జిల్లా ఎంపీ అయినటువంటి అంబికా లక్ష్మీనారాయణ కి వినతిపత్రం అందజేయడం జరిగినది , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ సూపర్నెంట్ ని పిలిపించి కార్మికులకు తక్షణమే బకాయి ఉన్న వేతనాలతో పాటు వారికి సంబంధించిన ఈపీఎఫ్ ఈఎస్ఐ వెంటనే పరిశీలన చేయాలని కార్మికుల పట్ల ఎంతటి వారైనా అన్యాయానికి పాల్పడితే కచ్చితంగా వారి మీద కేసు కడతామని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా కార్మికుల అకౌంట్ లోకి వేతనాలు పడేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని కార్మికుల సంఖ్య పెంచుతూ సర్వజన హాస్పిటల్లోనే మహిళలకు ప్రత్యేక ఒక హాస్పటల్ నిర్మాణం చేస్తున్నామని ఇతర కార్మికుల సమస్యల పైన జాయిన్ మీటింగ్ చేసి చర్చించి కార్మిక సమస్యలు దిశగా అడుగులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నల్లమ్మ, నాగలక్ష్మి, ఓబులమ్మ, ఉమామహేశ్వరి, జుబేదా, రేఖ, తదితర కార్మికులందరూ పాల్గొనడం జరిగినది.

# స్మార్ట్ రేషన్ కార్డు అందజేస్తున్న : టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 41, 42 డివిజన్ లో ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన కోడ్ సాంకేతికత కలిగిన స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ మణిరవి వాల్మీకి, తెలుగుదేశం పార్టీ నాయకులు,60, 61వ సచివాలయ సిబ్బందితో కలిసి పార్టీలకి అతీతంగా ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్ల సంఘం నగర ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు దలవాయి వెంకటేష్, 41 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కుమార్, 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు సంగా పవన్, భార్గవ్, వెంకట్రాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరు రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలి

## ఎంపీవైయస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్య నాయకులు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 17:** ముద్దనూర్ రైల్వే స్టేషన్లో తిరుమల,హరిప్రియ,పూణే ఎక్స్ప్రెస్ రైలు తదితర రైళ్లను ముద్దనూరు రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొప్పరపు వెంకట సుధాకర్, ఉపాధ్యక్షులు వెంకట కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కార్యదర్శి వెంకట సుబ్బరాజా, కోశాధికారి నాగేంద్ర కుమారులు స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నీ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే వారమని గతంలో రైళ్లు ముద్దనూరులో నిలుపుదల చేసేవారని,కరోనా సమయము నుండి రైలు స్టాపింగ్ చేయలేదని, ముద్దనూరులో యధావిధిగా ఎక్స్ప్రెస్ రైలను ముదునూరు రైల్వేస్టేషన్లో ఆపే విధంగా చొరవ తీసుకోవాలని వారు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కోరారు. ఇందుకు స్పందించిన ఎంపీ కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యనుపరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

# రెండు నెలల్లోపు ఉగ్రవాద బాధితులకు పరిహారం చెల్లించాలి

## ఉగ్రవాద బాధితుల పరిహారంపై కీలక తీర్పు

సరిహద్దు కాల్పులు, ఉగ్రవాద బాధితులకు పరిహారం కోరుతూ దాఖలు చేసిన పిటిషన్?ను నాలుగేళ్ల తర్వాత జమ్ము కశ్మీర్ హైకోర్టు ముగించింది. రెండు నెలల్లోపు బాధితులకు సహాయ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. అంతేకాకుండా పరిహారాన్ని నిర్దిష్ట సమయంలోగా నిర్ణయించాలని పేర్కొంది. 2021లో ఉరి ఫౌండేషన్ ఈ పిటిషన్?ను దాఖలు చేసింది. 'సివిలియన్ విక్టిమ్స్ ఆఫ్ టెరరిస్ట్, కమ్యూనల్ అండ్ లెఫ్ట్-వింగ్ ఎక్స్ట్రీమిజం వైలెన్స్ అండ్ క్రాస్-బోర్డర్ ఫైరింగ్' అనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం అమలులో జరుగుతన్న జాప్యాన్ని సవాలు చేసింది. ఈ పథకం ఉగ్రవాద బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి తీసుకొచ్చింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రం, కేంద్రపాలిత ప్రభుత్వాన్ని అఫిడవిట్లును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కానీ బాధితులు సాయం కోసం ఎదురుచూస్తునే ఉంటడంతో కేసు నిలిచిపోయింది. సెప్టెంబర్ ప్రారంభంలో పథకం కింద ఇంకా పరిహారం రాని వారు లేదా అర్హత ఉన్నప్పటికీ చెల్లింపులు నిరాకరించిన వారిపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలని ప్రత్యేకంగా ఆదేశించింది. అయితే, మంగళవారం(సెప్టెంబర్16) విచారణకు అటువంటి అఫిడవిట్ సమర్పించలేదు. ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ అదనపు అడ్వకేట్ జనరల్ మోహ్సిన్ ఖాదిరీ మాట్లాడుతూ, పిటిషన్లో పేర్కొన్న 71 కేసులు విచారణలో ఉన్నాయని కోర్టుకు తెలిపారు. అందులో 61 మంది బాధితుల వివరాలు బరాముల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్కు పంపామని, వైద్య బోర్డు వికలాంగత శాతం నిర్ధారించిన తర్వాతే తుది పరిహారం ఇవ్వగలమని ఆయన వివరించారు. నివేదికను త్వరగా సమర్పించాలని ఇప్పటికే ఆదేశించినట్లు చెప్పారు. తుది పరిహారం కోసం ఇది అవసరమని తెలిపారు. అలాగే, 10 మంది బాధితులు మరణించారని, అయినప్పటికీ వారి కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. సకాలంలోనే ఈ నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపుతామని పేర్కొన్నారు. మరో 32 కేసులు అయితే అర్హత లేనివిగా గుర్తించినట్లు చెప్పారు. అవి కాల్పుల ప్రాక్టీస్ ప్రమాదాల వల్ల జరిగినవిగా గుర్తించబడినందున, ఇవి హోంమంత్రిత్వశాఖ మార్గదర్శకాల పరిధిలోకి రావు అని అన్నారు.

ఉరి ఫౌండేషన్ తరపున వాదనలు

తర్వాత ఉరి ఫౌండేషన్ తరపున న్యాయవాదులు నవీద్ బుఖ్తియార్, అబ్రార్ ఖాన్ మాట్లాడారు. ఈ పిటిషన్ ముఖ్య ఉద్దేశాన్ని సాధించిందని, అయితే, కోర్టు ఒక గడువును విధించాలని తెలిపారు. ఇప్పటికే చాలా కాలం గడిచిందని, బాధిత కుటుంబాలు మరితం కాలం ఎదురుచూడకూదని వివరించారు. దీనికి ఖాదిరీ బదులిస్తూ ఈ విషయం సంబంధిత అధికారుల పరిశీలనలో ఉందని అన్నారు. అవసరమైన ఉత్తర్వులు ఈ రోజు నుంచి రెండు నెలల్లో జారీ అవుతాయని అన్నారు. మూడు రోజుల్లోగా అఫిడవిట్?ను సమర్పిస్తామని హామీ ఇచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి, న్యాయమూర్తి రాజ్నేశ్ ఓస్వాల్ ధర్మాసనం కేసును ముగించింది. న్యాయవాదుల చేసిన ప్రకటనల మేరకు పిటిషన్ను క్లోజ్ చేస్తున్నామని పేర్కొంది. అయితే, ప్రతివాదుల సీనియర్ కౌన్సెల్ నిర్దేశిత గడువులోగా అఫిడవిట్ తప్పకుండా సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. సరిహద్దు పట్టణం ఉరిలోని ఈ స్థానిక నాన్-ప్రాఫిట్ సంస్థ. క్రాస్ బోర్డర్ షెల్లింగ్ అండ్ టెర్రర్ ఎటాక్స్ బాధితులకు 2019 పథకం కింద లభించాల్సిన ప్రయోజనాలు అందడం లేదని పలు సార్లు ఫిర్యాదు రావడంతో కోర్టును ఆశ్రయించింది.

# ప్రభాస్- ప్రశాంత్ వర్మ మూవీ.. టాలీవుడ్ లో ఇదే తొలిసారి..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో ఓ సినిమా రాబోతుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దానిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. కొన్ని రోజుల క్రితం సైమా అవార్డ్స్ ఫంక్షన్ లో ప్రశాంత్ వర్మ హింట్ కూడా ఇచ్చారు. అయితే బ్లాక్ బస్టర్ హిట్ హనుమాన్ మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు సంపాదించుకున్న ప్రశాంత్ వర్మ.. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ తో వర్క్ చేసేందుకు సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో బ్రహ్మరాక్షస్ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని టాక్ వచ్చింది. కానీ ఇంతలో రణవీర్ సినిమా నుంచి తప్పుకున్నారు. ఆ మైథలాజికల్ స్టోరీనే ప్రభాస్ బాడీ లాంగ్వేజ్‌కు అనుగుణంగా మార్చి, ప్రశాంత్ వర్మ ఇప్పుడు తెరకెక్కించనున్నట్లు సినీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనిపై స్పష్టత లేకపోయినా అదే నిజమని తెలుస్తోంది. ప్రముఖ హోంబలే ఫిల్మ్స్ ఆ సినిమాను నిర్మిస్తుందని సమాచారం. ఇప్పటికే ఆ బ్యానర్.. ప్రభాస్ తో మూడు సినిమాలు ఉంటాయని ప్రకటించింది. దీంతో భవిష్యత్తులో ప్రభాస్- వర్మ- హోంబలే ప్రాజెక్టు ఉండడం కన్ఫర్మ్. అయితే పెద్ద పెద్ద సినిమాలకు ముందే స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేయడంతోపాటు 60 శాతం వీఎఫ్ఎక్స్ పనులను విజువలైజ్ చేయడం ముఖ్యమనే చెప్పాలి. అలా చేయకపోతే నిర్మాతలకు భారంగా మారుతుంది. ప్రాజెక్టు విషయంలో అనివార్యమైన ఆలస్యం కూడా అవుతుంది. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో అలాంటివేం జరగకుండా ప్రశాంత్ వర్మ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ వర్క్ తో పాటు ప్రీ విజువలైజేషన్ పనులు ఇప్పటికే కంప్లీట్ చేశారని సమాచారం. అనేక సన్నివేశాలు, షాట్లు, ఫ్రేమ్ లకు ప్రీ విజువలైజేషన్ చేసినట్లు వినికిడి.




నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా తీయడానికి ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఓ టాలీవుడ్ సినిమాకు ఇంత పెద్ద ఎత్తున ప్రీ విజువలైజేషన్ ఇదే తొలిసారి అని ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రశాంత్ వర్మ ఎంత కొత్తగా ప్లాన్ చేస్తున్నారో అర్థమవుతోంది. అదే సమయంలో ప్రభాస్ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అవి కంప్లీట్ అయ్యాక వర్మతో వర్క్ చేస్తారని తెలుస్తోంది. ఇంతలో ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేయాలనే ఆలోచనలో వర్మ ఉన్నారు. త్వరలో అన్ని వివరాలను షేర్ చేసు కోనున్నారట.



# ఓజీ, కాంతార వెయిటింగ్.. వాళ్లు ఏం చేస్తారో?





పాన్ ఇండియా రేంజ్ లో ఎన్నో బడా సినిమాలు రూపొందుతున్నాయి. శరవేగంగా షూటింగ్ లను కూడా జరుపుకుంటున్నాయి. ఇప్పటికే అనేక చిత్రాలు రిలీజ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నాయి. మరికొన్ని రోజుల్లో పలు సినిమాలు ప్రేక్షకుల ముందు రానున్నాయి. అందులో ఓజీ, కాంతార చాప్టర్-1 సినిమాలు ఉన్నాయి. ఆ రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని.. రిలీజ్ కు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కంప్లీట్ చేస్తున్నారు మేకర్స్. అదే సమయంలో పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఓజీ మూవీ.. రిలీజ్ కు ముందే ఓవర్సీస్ లో రికార్డులు క్రియేట్ చేస్తోంది. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఓజీ, కాంతార ప్రీక్వెల్ భారీ స్థాయిలో రిలీజ్ కానుండగా.. ఇప్పుడు మేకర్స్ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల కోసం ఆయా సినిమాల మేకర్స్ వెయిట్ చేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ రాష్ట్ర ప్రభుత్వం టికెట్ల పెంపుదల, ప్రత్యేక ప్రీమియర్ షోలు ఉండవని కొన్ని రోజుల క్రితం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అన్ని చిత్రాలకు ధరల పెంపుదల, ప్రత్యేక షోలు మంజూరు చేస్తోంది. ఇప్పుడు దసరా సెలవుల సీజన్ లో విడుదలయ్యే ఓజీ, కాంతార ఛాప్టర్-1కు కోసం అవసరమైన టికెట్ రేట్ పెంపుతో ప్రత్యేక షోలకు ఏపీ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తుంది. కానీ తెలంగాణ సర్కార్ నిర్ణయంపై అస్పష్టంగా ఉంది. తమ చిత్రానికి మద్దతు ఇస్తుందని ఓజీ మేకర్స్ మాత్రం నమ్మకంగా ఉన్నారు. ఇటీవల టికెట్ రేట్లపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న వేళ.. కాంతార చాప్టర్ 1 మేకర్స్ ఆ రాష్ట్రంలో టికెట్ల పెంపు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏదేమైనా తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే మిరాయ్, కిష్కింధపురి చిత్రాలు ఎటువంటి టికెట్ల పెంపు లేకుండా చాలా బాగా రాణిస్తున్నాయి. ధరల పెంపును ప్రేక్షకులు వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి. కానీ ఓజీ, కాంతార ప్రీక్వెల్ వంటి పెద్ద సినిమాలకు నిర్మాతలు టికెట్ల పెంపును పొందవలసి ఉంటుంది. కాగా.. పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సెప్టెంబర్ 25న విడుదల అవ్వనుంది. రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 అక్టోబర్ 2న రిలీజ్ కానుంది.

# ఎద అందాలతో చెమటలు పట్టిస్తున్న అనన్య పాండే.. హీటెక్కిపోతున్న కుర్రాళ్లు!



అనన్య పాండే.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తెలుగులో చేసింది ఒక సినిమానే అయినా నిత్యం ఏదో ఒక రూమర్ తో వార్తల్లో నిలుస్తోంది ఈ చిన్నది. తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'లైగర్' అనే సినిమాతో తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే డిజాస్టర్ ని అందుకున్న ఈమె.. ఇటీవల 'కేసరి చాప్టర్ 2' సినిమాలో నటించి, తన నటనతో అందరినీ అబ్బురపరిచింది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ 'అనే చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రానికి సమీర్ విధ్వాన్స్ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. బాలీవుడ్ బడా నిర్మాత కరణ్ జోహార్ 'ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్' పై భారీ బడ్జెట్ తో ప్యూర్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా ఈ చిత్రాన్ని రూపొంది స్తున్నారు. ఇకపోతే అనన్య - కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్లో ఇదివరకే బ్లాక్ బస్టర్ మూవీ 'పతి పత్నీ ఔర్ ఓ ' అనే చిత్రం తర్వాత వీళ్ళిద్దరూ నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఆ సినిమాతో వీరిద్దరికి మంచి గుర్తింపు రావడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద కూడా ఈ



సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అందుకే ఈ ఆన్ స్క్రీన్ బెస్ట్ జోడిగా పేరు సొంతం చేసుకున్న ఈ జోడి.. ఇప్పుడు మళ్ళీ తెరపై కనిపించబోతున్నారని తెలిసి అభిమానులు కూడా చాలా క్యూరియాసిటీగా ఎదురు చూస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాను వచ్చే యేడాది ఫిబ్రవరి 13వ తేదీన రిలీజ్ చేస్తామని మొదట మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా ప్రీ పోన్ చేస్తూ ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీన సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పాలి. ఇకపోతే ఈ సినిమాలో జాకీ ష్రాఫ్, నీనా గుప్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా అటు సోషల్ మీడియాలో కూడా మరింత యాక్టివ్ గా మారింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే రోజుకు ఒక గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. అందులో భాగంగానే తాజాగా బ్లాక్ వన్ పీస్ డ్రెస్ ధరించి అందర్నీ మెస్మరైజ్ చేసింది అనన్య పాండే. సైడ్ నుండి ఎద అందాలను చూపిస్తూ కుర్రాళ్లను హీటెక్కిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతేకాదు సైడ్ యాంగిల్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసిన ఈమె.. ఈ బ్యాక్ సైడ్ నుంచి వీపు మొత్తం కనిపించేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇక ఇంత గ్లామర్ ను ఒకేసారి చూసేసరికి అభిమానులు, ఫాలోవర్స్ , నెటిజన్స్ అందరూ కూడా ఈమె అందంపై కవిత్వాలు వల్లుతున్నారు. మొత్తానికి

# తెలుసు కదా... సిద్దు రీ ఎంట్రీ, ఫ్యాన్స్ ఫుల్ ఖుష్



: స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ఈ ఏడాది ఆరంభంలో జాక్ సినిమాతో వచ్చి తీవ్రంగా నిరాశ పరిచాడు. టిల్లు వంటి వినోదాత్మక సినిమాతో వచ్చిన సిద్దు ఇలాంటి సినిమాతో వచ్చాడేంట్రా బాబు అంటూ చాలా మంది తీవ్రంగా ట్రోల్ చేసిన విషయం తెల్సిందే. సిద్దు జొన్నలగడ్డ యొక్క అభిమానులు ఆ సమయంలో తీవ్రంగా నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఆయన మార్క్ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో సరికొత్త కథాంశంతో సిద్దు 'తెలుసు కదా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఈ సినిమాకు నీరజ కోన దర్శకత్వం వహించడం విశేషం. ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా ప్రముఖ స్టైలిస్ట్‌గా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్న నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇప్పటి వరకు వచ్చిన టీజర్, ప్రోమో వీడియోలు అన్ని కూడా సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉన్నాయి. ఎక్స్ లో రీ ఎంట్రీ ఇచ్చిన సిద్దు జొన్నలగడ్డ ఇప్పటికే 'తెలుసు కదా' సినిమా విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు సినిమా అక్టోబర్ 17న విడుదల కాబోతుంది. సరిగ్గా నాలుగు వారాలు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలు స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఇద్దరు అమ్మాయిలతో హీరో ప్రేమ అంటూ హింట్ ఇచ్చారు. మరింత క్లారిటీ ఇస్తూ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర వీడియోను విడుదల చేయడం జరిగింది. వీడియో ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ వీడియోను సిద్దు జొన్నలగడ్డ తన ఎక్స్ ఖాతా నుంచి షేర్ చేశారు. గతంలో సిద్దు ఎక్స్ లో ఉండేవాడు.

కానీ కొన్ని కారణాల వల్ల ఎక్స్ నుంచి సిద్దు బయటకు వచ్చేశాడు. అయితే తన సినిమాల ప్రమోషన్ కోసం, పర్సనల్‌గా ఫ్యాన్స్‌కి టచ్‌లో ఉండటం కోసం అన్నట్లుగా మళ్లీ ఎక్స్ లో సిద్దు జొన్నలగడ్డ రీ ఎంట్రీ ఇవ్వడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. తెలుసు కదా సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ సిద్దు జొన్నలగడ్డ ఎక్స్‌లో మొదటి ట్వీట్‌లో..

హాలో ఎక్స్, నేను మీ.. తెలుసు కదా అంటూ తన ఎక్స్ ఖాతాను పరిచయం చేశాడు. ఇద్దరిని లవ్ చేస్తున్నట్లుగా ఉన్న మరో టీజర్‌ను సిద్దు ఈ ట్వీట్ కు జత చేయడంతో పాటు అక్టోబర్ 17న సినిమా విడుదల కాబోతుంది అంటూ అధికారికంగా ప్రకటించాడు. సిద్దు షేర్ చేసిన వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

తక్కువ సమయంలోనే సిద్దు ఫాలోవర్స్ సంఖ్య పెరుగుతూ వస్తున్నారు. హీరోలు సోషల్ మీడియాలో లేకుంటే నడవని పరిస్థితి ఉంది. అందుకే స్టార్ బాయ్ రీ ఎంట్రీ ఇచ్చాడు. చాలా మంది పీఆర్ టీం, సినిమా జర్నలిస్ట్‌లు సిద్దు ఎక్స్ రీ ఎంట్రీకి సంబంధించిన విషయాన్ని తమ టైమ్ లైన్ లో షేర్ చేశారు. సిద్దు ఎక్స్ లో రీ ఎంట్రీ విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది అభిమానులకు ఖచ్చితంగా చాలా పెద్ద గుడ్ న్యూస్ అంటూ ఫ్యాన్స్ ట్వీట్ చేస్తున్నారు. టిల్లు క్యూబ్‌తో రానున్న సిద్దు జొన్నలగడ్డ అప్పుడెప్పుడో ఇండస్ట్రీలో అడుగు పెట్టినా లక్ కలిసి రాకపోవడంతో 2022 వరకు అవకాశాల కోసం వెతుక్కుంటూ వచ్చిన సిద్దు జొన్నలగడ్డ ఇప్పుడు వరుస సినిమాలు చేసే స్టార్ బాయ్ గా అవతరించాడు. హీరోగా మరిన్ని సినిమాలు చేసే అవకాశం ఉన్నా కూడా తక్కువ సినిమాలు చేస్తూ కెరీర్ లో ఎక్కువ విజయాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ ఏడాదిలోనే తెలుసు కదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో సిద్దు ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటాడు అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. హీరోగా సిద్దు జొన్నలగడ్డ ప్రస్తుతం చేస్తున్న మరో సినిమా టిల్లు క్యూబ్. ఈ సినిమాకు సైతం సిద్దు సొంతంగా కథ రాసుకోబోతున్నట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఇప్పటికే ఈ సినిమాను నిర్మించేందుకు గాను ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు అధికారికంగా ప్రకటించాడు. తెలుసు కదా సినిమాతో పాటు రాబోయే టిల్లు క్యూబ్ గురించి వరుసగా ఎక్స్ లో కథనాలను సిద్దు పోస్ట్ చేస్తూ ఉంటాడేమో చూడాలి.

# రష్మిక ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్..?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫాం గురించి ఎంత చెప్పినా తక్కువే. సౌత్ లో ఆమెకు తిరుగులేదు.. బాలీవుడ్ లో కూడా వరుస ప్రాజెక్ట్ లతో దూసుకెళ్తుంది. హిందీలో ఒకటి అర ఫ్లాపులు పడుతున్నా దాన్ని లెక్క చేయకుండా ఆఫర్లు ఇస్తున్నారు. లేటెస్ట్ గా షాహిద్ కపూర్ తో ఒక సినిమా ఫైనల్ అయినట్టు తెలుస్తుంది.

కాక్ టైల్ 2 లో రష్మిక ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఆల్రెడీ ఆయుష్మాన్ ఖురానా సినిమాలో అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. కాంచన 4లో రష్మిక మందన్న.. ఇక రష్మిక మందన్న ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరినట్టు టాక్. కోలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీ కాంచన నాలుగో మూవీగా కాంచన 4 వస్తుంది. ఈ సినిమాను లారెన్స్ డైరెక్ట్ చేస్తూ నటిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే నటిస్తుందని టాక్. ఆమెతో పాటు రష్మిక మందన్న కూడా ఉంటుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో రష్మిక మందన్న ఉంటుందట. సో సినిమాలో రష్మిక ఘోస్ట్ గా కనిపిస్తుందని టాక్. ఇప్పటికే రష్మిక మందన్న డిఫరెంట్ రోల్స్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తుంది. ఇప్పుడు అమ్మడు కాంచన 4 లో కొత్త రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతుందట. ఐతే మేకర్స్ నుంచి అఫీషియల్ కన్ ఫర్మేషన్ లేకుండానే కాంచన 4 లో రష్మిక ఉంటుందని సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. విజయ్ దేవరకొండతో హిట్ సెంటిమెంట్.. రష్మిక మందన్న నిజంగానే కాంచన 4 లో ఉందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. ఏది ఏమైనా మిగతా హీరోయిన్స్ ఏమో ఛాన్స్ లు లేక ఖాళీగా ఉంటే రష్మిక మాత్రం ఒక దానికి మించి మరొకటి అనిపించేలా అవకాశాలతో అదరగొట్టేస్తుంది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సక్సెస్ అన్నట్టేలా క్రేజ్ తెచ్చుకుంది. అందుకే ఆమె వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు. ఇక తెలుగులో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా పూర్తి చేసింది. నెక్స్ట్ విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యన్ కాంబో మూవీలో అమ్మడు నటిస్తుంది. ఈ సినిమా పీరియాడికల్ స్టోరీతో వస్తుంది. తప్పకుండా విజయ్, రష్మిక కాంబోకి ఉన్న హిట్ సెంటిమెంట్ ని ఇది రిపీట్ చేస్తుందని అంటున్నారు. విజయ్, రష్మిక కూడా ఈ సినిమా కోసం తమ ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నారట. ఇద్దరి మధ్య ఆల్రెడీ మంచి కెమిస్ట్రీ ఉంటుంది కాబట్టి సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పుకుంటున్నారు. సో ఇటు సౌత్ లో స్టార్ ఛాన్స్ లతో పాటు బాలీవుడ్ లో మంచి ఫాం కొనసాగిస్తూ రష్మిక ఫుల్ స్వింగ్ లో ఉంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710